

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ.. అంకితభావం.. ప్రజల మేలు కోసం చూపే తెగువ పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 284 • పేజీలు : 8 • శనివారం 6 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati






# ఎపిని ఆదుకోండి

◆ ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు ◆ పలువురు కేంద్రమంత్రులతో భేటీ ◆ రాష్ట్రానికి రావల్సిన నిధులపై చర్చ ◆ కేంద్రం తగిన చేయూత ఇవ్వాలి ◆ జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్‌తో భేటీ..

**న్యూఢిల్లీ,జూలై 5 :** దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతరామన్ తదితరులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించారు. మరో కేంద్రమంత్రి రామ్ దాస్ అఠావలెతోనూ ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఫిక్కీ ఛైర్మన్, ప్రతినిధులను కలుసు కున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలు జరపనున్నారు. సాయంత్రం చంద్రబాబు తిరిగి హైద రాబాద్‌కు బయలుదేరను న్నారు. అంతకు ముందు చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్‌తో భేటీ అయ్యారు. గత ప్రభుత్వ కారణ ంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. కేంద్రం తగిన చేయూత ఇవ్వాలన్నారు.



# సంపదను సృష్టిస్తాం

◆ జగన్ ఐదేళ్ల పాలనలో సరిదిద్దలేనంత నష్టం

◆ ఎపి పునర్నిర్మాణమే తన ముందున్న లక్ష్యం

◆ ఏపీకి ఏ రాష్ట్రానికీ లేని గొప్ప వనరులు

◆ మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు



**న్యూఢిల్లీ, జూలై 5 :** ఐదేళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండ్రోజుల దిల్లీ పర్యటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల

మిగతా 7లో

# ఈ ఘటన చాలా బాధాకరం

◆ హాత్రాస్ బాధితులకు రాహుల్ పరామర్శ

◆ తగిన ఏర్పాట్లు చేయకపోవడంతోనే తొక్కిసలాట

◆ ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదు..

◆ మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలి

◆ వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి



**లక్నో,జూలై 5 :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ శుక్రవారం హత్రాస్‌ను సందర్శించి, తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించారు. మతపరమైన కార్యక్రమానికి తగిన పోలీసు ఏర్పాట్లు చేయలేదని, ఇదే తొక్కిసలాటకు దారితీసిందని మృతుల బంధువులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదని

మిగతా 7లో

# ఇక ట్రూ కాలర్ అవసరం లేదు

- జూలై 15వ తేదీ నుంచి కొత్త సేవలు
- కీలక నిర్ణయం తీసుకున్న ట్రాయ్




**న్యూఢిల్లీ,జూలై 5 :** తెలియని వ్యక్తులు, అన్‌నోన్ నెంబర్స్ నుంచి కాల్స్ వస్తే ఎవరు చేశారో తెలుసుకునేందుకు ట్రూ కాలర్ యాప్ అందు బాటులో ఉంది. దానితో పాటు ఎన్నో యాప్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే వీటిని ఉపయోగించే సమయంలో

మిగతా 7లో

# బ్రిటన్ లేబర్ పార్టీ అద్భుత విజయం

- స్టార్మర్‌కు ప్రధాని మోదీ అభినందనలు...



**న్యూఢిల్లీ,జూలై 5 :** బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం సాధించింది. 14 సంవత్సరాల కన్జర్వేటివ్ పార్టీ పాలన ముగిసింది. లేబర్ పార్టీ విజయంలో ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ కీలక పాత్ర పోషించారు. 650 సీట్లు ఉన్న పార్లమెంట్‌లో లేబర్ పార్టీ

మిగతా 7లో

# బీహార్‌లో కుప్పకూలుతున్న వంతెనలు

- 16 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసిన ప్రభుత్వం



**లక్నో,జూలై 5 :** బీహార్‌లో గడచిన 15 రోజుల్లో పది వంతెనలు కూలిపోయిన పర్యవసానంగా రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజనీర్లు 16 మందిని సస్పెండ్ చేసినట్లు ఆ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. బీహార్ అభివృద్ధి విభాగం కార్యదర్శి చైతన్య

మిగతా 7లో

# ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవం

◆ ఎన్నికైనా రామచంద్రయ్య, హరిప్రసాద్‌లు

◆ ఇద్దరి నుంచి మాత్రమే నామినేషన్లు రావడంతో ఎన్నిక ఏకగ్రీవం



**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా సి.రామచంద్రయ్య, పి.హరిప్రసాద్ ఏకగ్రీవంగా

మిగతా 7లో

# నిఘా వ్యవస్థను పటిష్టపరచాలి



◆ ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పెద్ద తలకాయలను పట్టండి

◆ నమోదైన కేసుల్లో ఎన్నింటిలో శిక్షలు పడ్డాయి..

◆ నమోదైన కేసుల వివరాలపై అధికారులతో పవన్ చర్చలు

◆ అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాలు జారీ

**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):** అరుదైన ఎర్రచందనాన్ని విదేశాలకు అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంలో పెద్ద తలకా యలను పట్టుకోవాలని డిప్యూటీ సీఎం పవన్

మిగతా 7లో



# నీట్‌ను రద్దు చేయలేం

◆ సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

◆ సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదు

7లో

# మలేషియా ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్

- 40 మంది ప్రయాణికులకు తీవ్ర అస్వస్థత



**కౌలాలంపూర్,జూలై 5 :** ప్రపంచంలో నిత్యం బిజీగా ఉండే ఎయిర్‌పోర్టుల్లో మలేషియాలోని కౌలాలంపూర్ ఒకటి. అయితే ఆ విమా నాశ్రయంలో గ్యాస్ లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు దాదాపు 40 మంది వరకు ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు

మిగతా 7లో

# నేడు వైఎస్సార్ జిల్లాకు వైఎస్ జగన్..



◆ వైఎస్ జగన్‌ను కలిసిన ముద్రగడ,కాసు మహేష్‌రెడ్డి

◆ ఈ నెల 8న వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు..

◆ మూడు రోజులపాటు వైఎస్సార్ జిల్లాలో వైఎస్ జగన్

**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):** వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పార్టీ నేతలు శుక్రవారం కలిశారు. వైఎస్ జగన్‌ని కలిసిన వారిలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సహా పలువురు నేతలు ఉన్నారు.పలు

మిగతా 7లో

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం



◆ కృష్ణాడెల్టాకు సాగునీరివ్వడం ఆగస్టు వరకు సాధ్యం కాదు..

◆ అసమర్థ పాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్ళు వెనక్కి..

◆ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి,జూలై 5 (ఆంధ్రపత్రిక):** కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగునీరివ్వడం ఆగస్టు వరకు సాధ్యం కాదని జలవనరులశాఖ

మిగతా 7లో

# విభజన సమస్యలే ఎజెండా

◆ ప్రజాభవన్ చర్చలకు నేడు ముహూర్తం

◆ ప్రజాభవన్ వేదికగా ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

◆ నివేదికలు సిద్ధం చేసిన అధికారులు..

◆ సాయంత్రం భేటీలో పాల్గొననున్న అధికారులు





**హైదరాబాద్,జూలై 5 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న శుభ ముహూర్తం వచ్చింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లు... అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు నేడు అంటే శనివారం చర్చకు కూర్చోనున్నారు. ఈ తరుణం కోసం అంత ఎదురు చూస్తుండగా ప్రజాభవన్‌లో ఏర్పాట్లు చేశారు. సమస్యలను

మిగతా 7లో

# గతంలో నిర్మాణాలు శూన్యం



◆ వైసిపి ప్రభుత్వం అసెంబ్లీ భవనాలకు సున్నం కూడా వేయలేదు

◆ 2014-19 మధ్య ఈ భవనాల నిర్మాణం వేగంగా జరిగింది..

◆ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు తీవ్ర విమర్శలు

**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):** ఐదేళ్లు పాలించిన వైకాపా ప్రభుత్వం అసెంబ్లీ భవనాలకు కనీసం సున్నం కూడా వేయలేదని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# రేపటి తరాలు

"కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు -పేర్లకీ పకీర్లకీ పుకార్లకీ నిబద్ధులు" అన్నాడు మహాకవి శ్రీశ్రీ. ఈ పంక్తులకు ఫక్తు ప్రతిబింబంగా వుంది నేటి సమాజం.మరీ కొన్నాళ్ల నుంచి... పిల్లలపై వస్తున్న వార్తా కథనాలు వినలేకపోతున్నాం. ముక్కుపచ్చలారని పిల్లలపై లైంగిక వేధింపులు అనే మాటలు సామాజిక రాక్షసత్వానికి,జవజీవాలు చచ్చిన మానవ నాగరిక సంస్కారానికి అద్దం పడుతున్నాయి.ఇక పిల్లల హక్కులు అన్న మాట అటకెక్కి చాలారోజులైంది.దేశంలో అక్షరాస్యత పెరుగుతున్నంతగా జ్ఞానం ప్రసరించడం లేదు, సంస్కారం ప్రవహించడం లేదు. కొత్త సమాచార సాంకేతికత పుణ్యంగా,పదేళ్లకే చూడకూడని దృశ్యాలు,వినకూడని,అనకూడని మాటలు చిన్నారులకు చేరిపోతున్నాయి.ఎక్కిరిస్తున్న పేదరికం మాటున కూలిపనులు తప్పని స్థితిలోనే పిల్లలు ఎందరో ఉన్నారు.కరెంటు వెలుగుల మధ్య కూడా బాల్యం చీకటైపోతున్న కటికి కష్టాల పర్వం యదేచ్ఛగా సాగుతునే వుంది. లోపాలు ఎక్కడున్నాయని తరచి చూస్తే? అవి ఇంటి నుంచి మొదలై బడిలో పెరిగి సమాజంలో విస్తృత వికృత రూపాన్ని దాలుస్తున్నాయని అర్థం చేసుకోవాలి. పెంపకం ప్రథమ లోపం,పాఠశాలల వాతావరణం రెండో లోపం, చుట్టూ వున్న సమాజం ఆ పై లోపం,ప్రభుత్వాలది పై ఎత్తు లోపం.మొత్తంగా పర్యవేక్షణ శూన్యం.గారాబం మాటున కొందరు, హాస్టల్ల మధ్య స్వేచ్ఛా జీవనంతో మరికొందరు,విద్యతో పాటు బుద్ధులు చెప్పే ఉపాధ్యాయుల లేమితో ఇంకొందరు చిన్నారులు ఆ యా స్థాయిల్లో చెడిపోతున్నారని మానసిక శాస్త్రవేత్తలు చేస్తున్న వ్యాఖ్యలను మనం కొట్టిపారెయ్యలేం. గణనీయంగా పెరుగుతున్న పేద-పెద్దల వ్యత్యాసం మధ్య బాలకార్మికులు లేని సమాజం ఊహించగలమా? అనే సందేహం మరింత పెరుగుతోంది.పిల్లలను ఆటలకు పాటలకు దూరం చేస్తూ, పోటీని పెంచుతూ,అభ్యాసం పేరుతో పగలు రాత్రులు తోముతూ వున్న విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి.గురుశిష్య బంధాలలో పవిత్రత దూరమై చాన్నాళ్లయింది. గురుశిష్యుల మధ్య ప్రేమపెళ్లిళ్లు మొదలై కూడా చాలా కాలమైంది. గురువులను శిష్యులు,శిష్యులను గురువు చూసే చూపులు మారి ఎన్నో ఏళ్లైంది.మారుతున్న సామాజిక పోకళ్ల మధ్య ఈ దుర్వ్యవస్థ నేడు పతాక స్థాయికు చేరుకుంది.విద్య అత్యంత ఖరీదైన వస్తువైంది. అది అతి పెద్ద వ్యాపారమై కూర్చుంది.నీతి శతకాలు, సామెతలు,పొడుపు కథలు, గాథలు,పురాణేతిహాసాలు చెప్పే అమ్మలు,అమ్మమ్మలు కరవైన కాలం వచ్చి చాలాకాలమైంది. ఐన్ స్టీన్ చెప్పినా,గాంధీ నెహ్రూలు చెప్పినా చెప్పింది ఒకటే అది మనోవికాసం! అద్దాల నాడే మంచి అలవాట్లు అలవాటు చేయమని, గొప్ప కథలు,చరిత్ర,గొప్పవాళ్ళ జీవిత చరిత్రలు చెప్పమని వారంతా కోడై కూశారు.విద్యా విధానంలో 'బిడ్డల శిక్షణ' ప్రత్యేకమైన సబ్జెక్టు. 'బిడ్డల శిక్షణ' పేరుతో మహారచయిత గుడిపాటి వెంకటాచలం మంచి పుస్తకం కూడా రాశారు.పిల్లలు ప్రకృతికి కూడా దూరమయ్యారు.సూర్యోదయం, సూర్యాస్తమయం తెలియదు. చంద్రుడు,వెన్నెల,చుక్కలు చూసే పరిస్థితులు లేనే లేవు. తెలుగు నుడికారం,జాతీయాలు అస్సలు తెలియదు.మాతృభాషకు దూరమవుతూ మేధో వికాసాన్ని దూరం చేసుకుంటున్న వాతావరణంలోనే ఎక్కువ పాళ్ళు జీవిస్తున్నారు.12-14 ఏళ్ళ ప్రాయం వరకూ మాతృభాష/స్థానిక భాషలో బోధన జరిగితే పిల్లలకు గ్రహణశక్తి పెరుగుతుందని తద్వారా మెదడు అత్యంత చురుకుగా పనిచేసే విధంగా ఎదుగుతుందని విద్యాశాస్త్ర నిపుణులు చెబుతున్న మాటలు వినే పరిస్థితిలో అసలు తల్లిదండ్రులే లేరు.ఆ విధంగా ప్రజల డిమాండ్ బట్టి పాఠశాల విద్యా విధానాన్ని ప్రభుత్వాలు అమలు పరుస్తున్నాయి.మాతృభాషపై మమకారాన్ని పెంచడం ఎంత ముఖ్యమో బాల్యంలో మాతృభాషలో బోధన అంతకంటే ముఖ్యం,కీలకమని ఆలోచించాల్సింది తల్లిదండ్రులు. ఇంగ్లిష్ రుద్దుడుపై ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం వెనకాల మొదటి తప్పు తల్లిదండ్రులదే. మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. పిల్లల సంక్షేమం,భావ వ్యక్తీకరణ, పరస్పర అవగాహన పెరిగే విధంగా దోహదం చేసే వాతావారణాన్ని కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. పర్యవేక్షణ అందరి బాధ్యత. బాలలకు ఎటువంటి హక్కులు ఉన్నాయో ఎవరికీ తెలియదు. పిల్లలకు అస్సలు తెలియదు. హక్కుల ప్రచారంలో లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతి పౌరుడికీ ప్రధానంగా ప్రాథమిక విద్య అందాలి.నిర్లక్ష్యానికి గురయ్యే పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనం కావాలంటే పేదరికం పోవాలి. శిక్షణ పేరుతో కఠినంగా శిక్షించే సంస్కృతికి పాతరెయ్యాలి. బాలల హక్కుల పరిరక్షణకు గ్రామ పంచాయతీల స్థాయి నుంచి బాధ్యతలు పెంచాలి. పిల్లలకు చుట్టూ మంచి వాతావరణం కల్పించాలి.పోషకాహారం,ఆరోగ్యం, అభివృద్ధి,విద్య,వినోదం అన్నీ అందించాలి.పిల్లల అమ్మకాలు, రవాణాను అడ్డుకోవాలి. సృజన పెంచే అలవాట్లన్నీ అందించాలి.మానసికంగా, శారీరకంగా పటుత్వం పెరిగితే? మళ్ళీ మహాకవి శ్రీశ్రీయే అన్నట్లు.. " కొంతమంది యువకులు ముందుయుగం దూతలు పావన నవజీవన నిర్మాతలు" అవుతారు.నవంబర్ 14 బాలలదినోత్సవం కూడా జరుపుకుంటు న్నాం . పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం కూడా.కేవలం సంబరాలు చేసుకుంటే సరిపోదు. మహనీయులు వేసిన బంగారుబాటలో పిల్లలని నడిపిస్తేనే బంగారు భారతం నిర్మాణమవుతుంది.

# మూడు "పద్మ" పురస్కారాలందుకున్న
# మంగళంపల్లి బాలమురళీ కృష్ణ

ఆరవ తరగతి వరకే చదువుకున్న వ్యక్తి పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకోగలడా? ఎనిమిదేళ్ళ వయసులోనే సంగీత కచేరీ చేయటం సాధ్యమా? అతనికి కేటాయించిన సమయం అరగంటే ! మూడుగంటలు ఏకధాటిగా కచేరీ కొనసాగించి, ప్రేక్షకులను, కార్యక్రమ నిర్వాహకులను మంత్ర ముగ్ధుల్ని చేయటం సంభవమా ? ఎనిమిదేళ్ళ వయసులో ఎవరైనా బిరుదులు అందుకోగలరా ? సంగీతంలో పలు రాగాలు పాడగా, వాటన్నింటినీ కాదని మరికొన్ని రాగాలు సృష్టించటం సామాన్యులకు సాధ్యమా ? తెలుగుబిడ్డగా పుట్టి, కళాశాల ప్రాంగణంలోకి అడుగే పెట్టని వ్యక్తి విదేశాల్లో పర్యటించి, అక్కడివారిని మెప్పించటం అద్భుతం కాదా ? పలు చలన చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించటంతో పాటు 25 వేలకు పైగా సంగీత కచేరీలు చేయటం అత్యద్భుత విషయం కాదా ? ఇలాంటి అసాధ్యాలను సుసాధ్యం చేయగలిగినది గాన కళా నిధిగా కీర్తింపబడిన మంగళంపల్లి 'బాల మురళీకృష్ణ. '1930 జూలై 6న జన్మించారు. తూర్పు గోదావరి జిల్లా, రాజోలుకు సమీపంలోని శంకర గుప్తం వారి జన్మస్థలం. తల్లి సూర్యకాంతమ్మ, తండ్రి పట్టాభి రామయ్య. మగపిల్లవాడు పుడితే 'మురళీ కృష్ణ' ఆడపిల్లయితే "సరస్వతి" అనే పేరు పెట్టాలని ఆ దంపతులు ముందే నిర్ణయించుకొన్నారు. పుట్టింది మగబిడ్డ కావటంతో పేరు కోసం వెదుక్కోవాల్సిన అవసరం, అందుకోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించవలసిన అవసరాలు లేకుండాపోయాయి. బాలుడికి మురళీకృష్ణ అనే పేరు స్థిరపడిపోయింది. ఆ బాలుడు భావిభారత పౌరుడుగా తయారై భారత దేశానికి సైతం కీర్తి ప్రతిష్ఠలు సంపాయించి పెట్టినా, బాల్యంలోనే అతన్ని దురదృష్టం వెంటాడింది. బిడ్డను ప్రసవించిన 15వ నాడే సూర్యకాంతమ్మ స్వర్గస్తురాలైపోయింది. పక్షం రోజులు వయసు రాకముందే మురళీకృష్ణ తల్లి లేని పిల్లాడయ్యాడు. బాలుడి ఆలనా పాలనా చూడటం తండ్రి పట్టాభిరామయ్య వంతయింది. ఆయన కూడా సంగీత విద్వాంసుడు మురళీకృష్ణకు ఊహ తెలిసినప్పటి నుంచి, తండ్రి సంగీత సాధన పరికిస్తుండేవాడు. కాలగమనంలో సంగీతంపై మక్కువ పెంచుకొన్నారు కూడా. కొడుకు ఆపేక్షను పసిగట్టిన పట్టాభి రామయ్య సంగీతం నేర్పించాలనే నిర్ణయానికి వచ్చి, మకాం విజయవాడకు మార్చి, పారుపల్లి రామకృష్ణయ్య వద్ద సంగీత శిక్షణ ఇప్పించారు. కొద్దిరోజులకే గురువు వద్ద వున్న విద్యనంతా మురళీకృష్ణ అవగతం చేసుకొన్నారు. అక్కడ సంగీత సాధనలో మునిగివున్న కాలంలోనే సద్గురు దక్షిణామూర్తి ఆరాధనోత్సవాలు విజయవాడలో జరిగాయి. పారుపల్లి రామకృష్ణ తన శిష్యుడైన మురళీకృష్ణ చేత అక్కడ కచేరీ చేయించాలని ఆలోచన చేయగా, కేవలం 30 నిమిషాలకే నిర్వాహకులు అనుమతియిచ్చారు. కచేరీ ప్రారంభించి మూడు గంటలైనా



ప్రేక్షకుల కరతాళ ధ్వనులు మోగుతున్నాయే గాని కార్యక్రమ నిర్వాహకులు ఆపమని అనలేకపోవటం విశేషం. అంతకన్నా విచిత్రమేమిటంటే అప్పటికి మురళీకృష్ణ వయసు 8 ఏళ్ళు మాత్రమే. గురువు రామకృష్ణ ఒడిలో కూర్చునే కచేరీ చేశాడట. ఆ కచేరీని తిలకించి, తన్మయుడైన ముసునూరి సూర్యనారాయణమూర్తి, మురళీకృష్ణను దగ్గరకు తీసుకొని "బాల' మురళీకృష్ణ' అన్నారట. ఎనిమిదేళ్ళ వయసులో ఆయనకు అందిన 'బాల' బిరుదు. పేరులో చేరి, చిరస్థాయిగా నిలిచిపోయింది.ఎనిమిదేళ్ళ వయసులో సంగీత కచేరీలు ప్రారంభించిన బాల మురళీకృష్ణ సుమారు 28 వేల సంగీత కచేరీలు చేసి "సంగీత కళానిధి, గాన కౌస్తుభ, గాన కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాదజ్యోతి, సంగీత కళా సరస్వతి, నాద మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞానసాగరం" లాంటి బిరుదులు అందుకున్నారు. భారత ప్రభుత్వం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించే పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ లాంటి పురస్కారాలు అందుకున్న సంగీత ధీరుడు బాల మురళీకృష్ణ, దేశంలోని ఇతర రాష్ట్రాలకు మాత్రమే మురళీకృష్ణ సంగీత కచేరీలు పరిమితం కాలేదు. మలేషియా, సింగపూర్, ఇటలీ, అమెరికా, కెనడా లాంటి దేశాలు కూడా పర్యటించి తన గాన మాధుర్యంతో అక్కడి శ్రోతలను తన్మయులను చేసిన సంగీత ధీరోదత్తుడు. విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుంచి వెలువడే "భక్తిరంజని" కార్యక్రమం బాలమురళీ రూపకల్పన అని చెపుతారు. ఆ కాలంలో ఆకాశవాణి గాయకురాలు వింజమూరి లక్ష్మితో కలిసి, "భద్రాద్రి శ్రీరామచంద్రుని సుప్రభాతం" గ్రామ్ఫోన్ రికార్డు తయారుచేయటం జరిగింది. ఒక సమయంలో అప్పటి భారత రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఆ సుప్రభాతం గురించి విని, అపుడు కేంద్ర ప్రసార శాఖల మంత్రిగా కొనసాగుతున్న యస్.బి.పి.పి. రామారావు (శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావు. వీరు రాజమండ్రి పార్లమెంటు స్థానం నుంచి 1971, 1977, 1979 లో గెలుపొంది, కేంద్రమంత్రిగా పనిచేశారు) ను పిలిచి, బాల మురళీకృష్ణ రూపొందించిన గ్రామఫోన్ రికార్డు కావాలని కోరారట.మురళీకృష్ణ సంగీత కచేరీలు తెలుగుకు మాత్రమే పరిమితం కాలేదు. సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషల్లో కూడా కచేరీలు చేసి, ఆయన భాషా శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. గణపతి, సర్వశ్రీ, మహితి, లవంగి, త్రిశక్తి, ఓంకారి, రోహిణి, కాళిదాసు, తరణి, మనోరమ, సుముఖం, పల్లవి, ప్రతి, మధ్యమావతి లాంటి కొత్త రాగాలను ఆయన సృష్టించారు. జన్మనిచ్చిన తల్లిని కనులారా చూసే భాగ్యం లేని అభాగ్యుడు బాల మురళీకృష్ణ, తల్లి పేరు సంగీతంలో శాశ్వతంగా నిలిచి ఉండాలనే సదాశయంతో 'సూర్యకాంతి" (సూర్య కాంతమ్మకు గుర్తుగా) అనే కొత్త రాగం రూపకల్పన చేసి "విడువ విడువ నింక...." అనే అన్నమాచార్య కీర్తనకు 'సూర్యకాంతి' రాగంకు గుది గుచ్చారు. గాయకునిగా, సంగీత దర్శకునిగా ఘనకీర్తి సాధించిన బాల మురళీకృష్ణ, చలనచిత్ర నటుడిగా కూడా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. 1957లో విడుదలైన "సతీ సావిత్రి" సినిమాకు గాయకుడుగా, సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. పదేళ్ళకు 1967లో నిర్మితమైన భక్తప్రహ్లాద చిత్రంలో నారద పాత్రలో నటించి, ఆ పాత్రకు జీవం పోశారు. అటు తర్వాత కొన్ని చిత్రాలలో చిన్న చిన్న వేషాలు వేశారు. స్విడ్జర్లాండ్లో కచేరీ చేయటానికి వెళ్ళిన బాల మురళీకి ఫ్రాన్స్కి చెందిన వయోలిన్ విద్వాంసుడొకరు తారసపడి, ఫ్రెంచి పాటను వినిపించి, దాని సంగీత బాణీలో వినిపించమని సవాల్ విసిరాడు. ఆ పాటను తీసుకొని, స్వరాలు రాసుకొని, అరగంట సాధన అనంతరం వయోలిన్ సహకారంతో ఆ పాటను వినిపించగా, శ్రోతలు మంత్రముగ్ధులై, కరతాళధ్వనులు చేసి, తమ ఆనందం ప్రకటించారట. సవాల్ విసిరిన ఫ్రాన్స్, దేశస్తుడు తన వయోలిన్ని బాల మురళీకృష్ణకు కానుకగా యిచ్చాడట. అటు తర్వాత ఫ్రెంచ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఫ్రెంచి పురస్కారమైన 'షెవాలియర్" అవార్డుతో సత్కరించటం జరిగింది. ఇలా దేశదేశాల్లో కర్ణాటక సంగీతం వినిపించి చరిత్ర సుస్థిర స్థానం సంపాయించు కున్న మంగళంపల్లి బాల మురళీకృష్ణ 2016 నవంబరు 22న స్వర్గస్తులయ్యారు. బాల మురళీకృష్ణకు వీరి మరణానంతరం భారత ప్రభుత్వం పద్మవిభూషణ పురస్కారం ప్రకటించింది.

దాసరి ఆళ్వారస్వామి

# మహోన్నత పార్లమెంటేరియన్ వ్యక్తి జగ్జీవన్ రామ్

భారత దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేత జగ్జీవన్ రామ్. అతి చిన్న వయస్సులో (27 ఏళ్లకే) శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యి రికార్డు సృష్టించిన ప్రజానాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బాబూ జగ్జీవన్ రాం. పొలిటికల్ కింగ్ మేకర్‌గా రాజకీయంలో రాణించి, అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పనే చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. యాభై ఏళ్ళు పార్లమెంట్‌లో సభ్యునిగా కొనసాగిన సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, ఛాందా గ్రామంలో శిబిరం, బసంతి దేవి దంపతులకు జగ్జీవన్ జన్మించారు. ఆయన ఒక పేద దళిత కుటుంబంలో జన్మించడంతో ఎన్నో అవమానాలను, ఛీత్కారలను ఎదుర్కొన్నారు. చిన్ననాడే తండ్రి చనిపోవడంతో సాంఘిక, ఆర్థిక ఇక్కట్ల మధ్య తల్లి వసంతీదేవి సంరక్షణలో తన చదువు కొనసాగించారు. రాత్రింబవళ్ళు భోజ్‌పురితో పాటు హిందీ, ఇంగ్లీషు, బెంగాలి, సంస్కృత భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్, కలకత్తా విశ్వ విద్యాయం నుంచి డిస్టింక్షన్‌లో బిఎస్సీ డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రు డయ్యారు. పీజీ చదువు పూర్తి చేశారు.కార్మికుల కోసం పోరాడి 35వేల మంది కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అనేకమంది జాతీయ నాయకుల దృష్టిలో పడ్డారు.ఆయన జీవిత కాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్ళు రాజకీయ జీవితం గడిపారు.1952లో భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిది సార్లు గెలిచారు. ఏకధాటిగా 33 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. మొదటి శ్రేణి పార్లమెంట్ రియన్‌గా నిలిచారు. మంత్రి మండలిలో అతి చిన్న వయసుడ్కెన జగ్జీవన్ రామ్‌ను అందరూ 'బేబి మినిస్టర్' అని పిలిచేవారు. ప్రజలంతా



ప్రేమతో 'బాబుజీ' అని పిలిచేవారు.వ్యవసాయ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో సేవలనందించిన ప్రగతిశీలి ఆయన. దామోదరం సంజీవయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చెయ్యటంలో కీలకపాత్ర పోషించారు. 1942లో కాంగ్రెస్ లో చేరి, జగ్జీవన్ 1969లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 1977లో ఇందిరా గాంధీతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' పార్టీ ఏర్పాటు చేశారు.ఇంద్రాణిదేవితో బాబుజీకి 1935 జూన్ 1న వివాహం జరిగింది. ఇంద్రాణి కూడా స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆయన కుమార్తె మీరాకుమార్ తండ్రి ఆదర్శాలతోనే పెరిగి, ఆయన బాటలోనే కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారు.బాబుజీ గొప్ప రచయిత అన్న సంగతి చాలా మందికి తెలియదు. ఆయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారు. "భారత దేశంలో కులం సవాళ్ళు", " జీవన సరళి వ్యక్తిత్వ వికాసం" అను రెండు విశిష్ట గ్రంథాలను రాశారు. ఆయన గొప్ప అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వ విద్యాయం 1967లో జగ్జీవన్‌రామ్ కు 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన సేవను మెచ్చిన కాన్పూర్ విశ్వవిద్యాయం 1968లో డాక్టరేట్‌తో సత్కరించింది. జగ్జీవన్ రామ్ అమూల్యరత్నం" అని గాంధీ ఒక సందర్భంలో రాశారు. 1986 జూల్కె 6వ తేదీన బాబూజీ తన తుదిశ్వాస విడిచారు. బాబు జగ్జీవన్ రామ్ వరుసగా ప్రజాప్రతినిధిగా, భారత దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా 1946 నుండి 1952 సంవత్సరం వరకు ఉన్నారు. ఆయన 1952 నుండి 1956 సంవత్సరం వరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1956 నుండి 1962 వరకు కేంద్ర రవాణా, రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు.1962 నుండి 1963 సంవత్సరం వరకు ఆయన కేంద్ర రవాణా మరియు సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1966 నుండి 1967 సంవత్సరం వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మరియు పునరావాస శాఖ మంత్రిగా పని చేశారు. 1967 నుండి 1970 వరకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. 1970-1974, 1977 - 1979 కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్నారు.1974 నుండి 1977 వరకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. సెప్టెంబర్ 1976 నుండి 1983 ఏప్రిల్ వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా పని చేశారు. భారత ఉప ప్రధాన మంత్రిగా, 1977 మార్చి 24 నుండి 1979 జూలై 28 వరకు విధులు నిర్వర్తించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# చికిత్స కాదు.. నివారణే ప్రధానం

పశువుల మరియు జంతువుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను "జూనోటిక్ వ్యాధులు" అంటారు. ఈ వ్యాధి కారకాలు సూక్ష్మజీవి (బాక్టీరియా), సూక్ష్మాతి సూక్ష్మ జీవులు (వైరస్), పరాన్న జీవులు (ప్యారసైట్స్)లు ఏమైనా కావచ్చు. ఈ వ్యాధుల గురించి మానవాళి తెలుసు కునేందుకు, తీసుకునే జాగ్రత్తల గురించి, అప్రమత్తంగా ఉండేందుకు, 1885 జూలై 6న "లూయీ పాశ్చర్" అనే శాస్త్ర వేత్త మొట్ట మొదటి సారిగా, పిచ్చి కుక్క కాటుకు గురైన బాలునికి, వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందును, విజయ వంతంగా ఇచ్చిన నేపథ్యంలో, జూలై 6న "జూనోసిస్ డే" గా జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. జంతు సాంక్రమిత వ్యాధులలో బ్రుసెల్లో సిస్, జపనీస్ ఎన్సిఫిలైటిస్, రేబిస్, దొమ్మ రోగం, హైడాటిడోదిస్, అనే వ్యాధులు ముఖ్య మైనవి.

బ్రూసెల్లోసిస్: వ్యాధిని పశువుల్లో "అకాల ప్రసవం" అని మనుషుల్లో "మాల్టా ఫీవర్" అని పిలుస్తారు. ఇది అంటువ్యాధి. ఇది అన్ని పశువులను మరియు పశువుల నుండి మనుషులకు వస్తుంది. బ్రుసెల్ల అనేది సూక్ష్మజీవి. ఇవి పశువుల్లో గర్భాశయంలో పెరిగి కోడెల ద్వారా, ఇతర పశువులకు సంక్రమిస్తుంది. మనుషులకు పాలు వెన్న మరియు మాంసపు ఉత్పత్తుల ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా పశువులతో సమేతంగా ఉండే పశువుల కాపరులకు, పశు వైద్యులకు, సిబ్బందికి గర్భస్రావ పదార్థాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో గర్భస్రావం జరుగుతుంది. గర్భాశయం చెడి గొడ్డుమోతుగా మారుతుంది. ఈ వ్యాధి వలన మనుషులలో జ్వరం వస్తుంది. కీళ్ల నొప్పులు, వృషణాల వాపు, వంధ్యత్వము ఉంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులను గుర్తించి వాటిని తీసి వేయాలి. జబ్బుపడిన పశువుల యొక్క శుభ్రపరిచి గడ్డి, గ్రాసం కాల్చి వేయాలి. ఎక్కువగా కనబడే ప్రాంత దూడలకు బృసెల్లా-19 అనే టీకా వేయాలి. పశువుల కాపరులు పశువైద్యులు తగు జాగ్రత్త వహించాలి పాలు, వెన్న, మాంస ఉత్పత్తులను, సరిగా వేడి చేసిన తర్వాతనే, ఆహారంగా తీసుకోవాలి.

**జపనీస్ ఎన్ సెఫ లైటిస్:**

ఈ వ్యాధిని "మెదడు వాపు" అని కూడా అంటారు. ఇది దోమకాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుంది. పందులలో కొంగలలో ఈ వ్యాధి కారకం అభివృద్ధి చెందుతుంది. ఇది "ఆర్బో జాతి"కి చెందిన వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ పందులలో, కొంగలలో వృద్ధిచెంది, వీటిని దోమలు కుట్టినపుడు, వాటి రక్తం తో పాటు వైరస్ దోమలోకి ప్రవేశించి, తర్వాత మనుషులకు కుట్టినప్పుడు సోకుతుంది. సాధారణంగా 3 నుండి 12 సంవత్సరాల మధ్య గల పిల్లలు వ్యాధికి గురి అవుతారు. ఇది ఎక్కువగా దోమలు వృద్ధి చెందే కాలంలో సంభవిస్తుంది. వ్యాధి సోకినప్పుడు మనుషులలో వారి ప్రవర్తన ప్రవృత్తిలో తీవ్ర మార్పులు సంభవిస్తాయి. తీవ్ర జ్వరం 105 - 106 కనబడుతుంది. తీవ్ర తలనొప్పి ఉంటుంది. వాంతులు, మెడ నొప్పి, మెలికలు తిరగడం, మగత వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. మనుషుల నివాసాలకు దూరంగా ఉంచాలి. దోమలు వృద్ధి చెందు నీటి గుంటలను, మురికి నీరు నిలిచే స్థలాలను నిర్మించాలి. పశువుల పాకలో శుభ్రంగా ఉంచాలి. వ్యాధి గల ప్రదేశాలలో వ్యాధి నివారణ టీకాలు పిల్లలకు ఇవ్వాలి.

**రేబిస్:**

ఈ వ్యాధిని "పిచ్చికుక్క కాటు వ్యాధి" అని పిలుస్తారు. పిచ్చికుక్క రు మనుషులను పశువులను కలవడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి "ర్యాబ్డో జాతి"కి చెందిన వైరస్ వలన వస్తుంది. ఈ వైరస్ గబ్బిలాలలో వృద్ధి చెంది వాటిద్వారా, అడవి జంతువుల నుండి నక్కలకు, కుక్కలకు సంక్రమించి, అవి పిచ్చిగా మారి, వాటికి ఎదురు వచ్చిన పశువులు మనుషులను కరిచినప్పుడు మాత్రమే వారికి సోకుతుంది. ఈ వ్యాధి సోకిన కుక్కల నోటి నుండి చొంగ కారడం, నాలుక బయట పెట్టుట మతి లేక తిరగడం, కనబడిన వస్తువులను మనుషులను పశు




వులను కరవడం, అరవడం మొదలగు లక్షణాలు లేదా కొన్ని కుక్కలు పిచ్చి వచ్చినవి తిండిలేక నిశ్శబ్దంగా పడుకొని ఉంటాయి. ఈ వ్యాధి సోకిన కుక్కలు వారం రోజులలో చనిపోతాయి. వ్యాధి లక్షణాలు 10 రోజుల నుండి 10 సంవత్సరాలలో ఎప్పుడైనా కనబడవచ్చు వ్యాధి సోకిన మనుషులు, నీరును చూసి భయపడడం, గొంతు కండరాలు బిగుసుకు పోవడం, శరీర కండరములు విపరీతంగా నొప్పి కలగడం, అరవడం ఇలాంటి లక్షణాలు కాకుండా, మరణించడం జరుగుతుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. వ్యాధి వ్యాపించకుండా వ్యాధి వ్యాపక కారకాలైన, ఊర కుక్కలు అభివృద్ధి చెందకుండా సంతాన నిరోధక చికిత్సలు, పెంపుడు కుక్కలకు రోగ నిరోధక టీకాలు వేయించాలి. కుక్కలు కరిచి నప్పుడు గాయమైన ప్రదేశాన్ని, మంచి శుభ్రమైన చల్లని నీటితో కడిగి వేసి, రోగ నిరోధక టీకాలు వేయించాలి.

**ఆంత్రాక్స్:**

ఈ వ్యాధిని "దోమ రోగం" అంటారు. ఇది పశువుల వ్యర్థ పదార్థాల నుండి పశువు ఉత్పత్తుల నుండి వస్తుంది. ఇది ఎక్కువగా పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, పశువుల తోలు పరిశ్రమలలో, పనిచేసే వారిలో కనబడుతుంది. ఇవి "బేసిల్లస్ ఆంత్రాసిస్" వల్ల వస్తుంది. ఈ వైరస్ అనుకూల పరిస్థితులలో, సూప్తవ దశలో ఉండి, గాలి ద్వారా తొందరగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వర తీవ్రత పెరిగి, నోటి నుండి, మలద్వారం నుండి రక్తం స్రవించి, 24 గంటల్లో చనిపోవడం జరుగుతుంది.

# ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్









**తిరువూరు జూలై 5 (ఆంధ్రత్రిక) ;** దీర్ఘకాలిక ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తిరువూరు నియోజకవర్గంలోని ఎ. కొండూరు. గంపలగూడెం. తిరువూరు. విస్సన్నపేట మండలాల నుండి ప్రజలు ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని తమసమస్యలను విన్నవించుకున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకే ప్రజలు వినతి పత్రాలతో బారులు తీరారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారుల సమక్షంలో సత్వర పరిష్కారానికి కృషి చేశారు. గంటల తరబడి నిలబడి ఎంతో ఓపికగా ప్రజా సమస్యలు వింటూ అర్జీలు స్వీకరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి తిరువూరు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు గెలిచిన నాటి నుండి ప్రజా సమస్యలను వింటూ వాటి సత్వర పరిష్కారానికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు గెలిచినప్పటికీ స్వయంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవు. చరిత్రను తిరగరాసి 20 సంవత్సరాల తర్వాత తిరువూరులో తెలుగుదేశం పార్టీ జెండా ను రెపరెపలాడించిన ఘనత కొలికపూడి శ్రీనివాసరావుకి దక్కిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా లోనే వెనకబడిన తిరువూరు మెట్ట మండలాన్ని ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజునే అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై ప్రస్తావించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో త్రాగునీరు విద్యుత్ అంతర్గత రహదారులు డ్రైనేజీ సౌకర్యం వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగు పరచడానికి అప్రమత్తం చేసి పరుగులు పెట్టిస్తున్నారు.

ప్రజలు ప్రతి పనికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి ప్రదక్షణలు చేసి అలిసిపోయే పరిస్థితుల నుండి కాపాడేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై సుమారు 500 పైగా అర్జీలను స్వీకరించారు వాటి పరిష్కారానికి సత్వర కృషి చేయాలని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు రెవెన్యూ శాఖాధికారులు వైద్య ఆరోగ్యశాఖాధి కారులు. వ్యవసాయ శాఖాధికారులు విద్యుత్ శాఖాధికారులు ఇరిగేషన్ శాఖాధికారులు ఐసిడిఎస్ సిడిపిఓ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలంటూ వినతిపత్రాన్ని అందజేసిన

# సిపిఐ నాయకులు



**తిరువూరు, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** తిరువూరు పట్టణంలోని దారా టౌన్షిప్ లోని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు స్వగృహం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం లో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు. అగ్రిగోల్డ్ సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని కొలిక పూడి శ్రీనివా సరావు నుకోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి గంద్ర వీరభద్రం, చంద్రయ్య, రాజా, వెంకటేశ్వర రెడ్డి, ప్రసాదు, సిపిఐ నాయకులు షేక్ నాగుల్ మీరా, సుభాని, వెంకట్, ఉదయ్,దుర్గ తదితరులు పాల్గొని సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతి పత్రం సమర్పించినారు.

## ఎమ్‌వివిఎల్.కాంతారావురావు దంపతులకు

# ఘనంగా సన్మానం



**విజయవాడ జూలై 5 (ఆంధ్రపత్రిక) :** శుక్రవారం ఉదయం అర్బన్ డిలైట్ హోటల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆటోనగర్ జెమ్స్ ఆధ్వర్యంలో క్లబ్ సీని యర్ సభ్యులైన ఎమ్‌వివిఎల్. కాంతారావురావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరూ ఈ విధంగా పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని, అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆటోనగర్ జెమ్స్ నూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడాతూ క్లబ్ సేవా కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని దానికి వారి సహాయ సహకారాలు అందిస్తామన్నారు, ఆనందోత్సాహల మధ్య జరిగిన తన పుట్టిన రోజు వేడుకలకు హాజరైన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జెమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మల్లుల రవీంద్రనాథ్ కిరణ్ కుమార్, సాయన రాము, సీనియర్ లయన్స్ నాయకులు ఐలా మాజీ చైర్మన్ సుకరం దుర్గా ప్రసాద్, బెవరా నాగేశ్వరరావు, యల యలమంచిలి కృష్ణ ప్రసాద్, అన్నే శివనాగేశ్వరరావు, ఇస్మాయిల్, కత్తి నాగేశ్వరరావు. అబ్దుల్ కలాం, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు బహుమతులు



**విజయవాడ జూలై 5 (ఆంధ్రపత్రిక) :** స్థానిక సాయి కృష్ణ దియేటర్ వద్ద గల గవర్నమెంట్ స్కూల్ పూర్వ విద్యా ర్థులుచే ప్రారంభించబడిన జి.యమ్.పి స్కూల్ 1969 అలమ్ని చారిటబుల్ ట్రస్ట్ వారు ఆనవాయితీగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు, ట్రస్ట్ గౌరవ సహాయ కార్యదర్శి ఆడిటర్ కందర్ప కుమార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రథమంగా నిలిచిన ఎస్.ఎల్. రామ్‌చరణ్‌కు నగదు బహుమతి రూ.10,000/-లు, మరియు ద్వితీయ బహుమతి పి. ఆదిత్యశ్రీకు రు.8000/- లు, త్రుతీయ బహుమతి కె.ప్రవీణ్ కు 5000/- లు మరియు ఆరు సబ్జెక్టు లలో ఉత్తమ మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులుకు సబ్జెక్టు రూ. 1116/-లు ట్రస్ట్ తరపున డ్రాఫ్టులు అందజేస్తూ, రాబోయే విద్యాసంవత్సరం 2024-25 నకు రాజమహేంద్రవరమునకు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విధ్యిర్ధికి ప్రోత్సాహక అదనపు బహుమతిగా రు. 10,000/-లు ఇచ్చుటకు ట్రస్ట్ నిర్ణయించినది అని తెలియచేసారు. ఈ కార్యక్రమం కోశాధికారి సి.హెచ్.వి.వినరసింహారావు పర్యవే క్షణలో జరిగినది. బి.యి.డి కళాశాల ప్రిన్సిపాల్, స్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రతి సంవత్సరం అందిస్తున్న నగదు ప్రోత్సాహక బహుమతులు విధ్యార్ధుల ఉన్నత స్థితికి దోహదం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ దేవత సుధాకర్, డా.ఎన్.ఎస్.ఆర్.మూర్తి, గంటి సూర్యనారాయణ మూర్తి, అడ్వకేట్ అల్లు దుర్గా ప్రసాద్, కాలేజీ మరియు స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 17వ వార్షికోత్సవం



**ఆగిరిపల్లి, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి గ్రామ సమీపాన ఉన్న సింగన్నగూడెం బస్ స్టాప్ వద్ద వేంచేసియున్న సర్వ కార్యసిద్ధి శిరిడి సాయిబాబా వారి 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయమే బాబా వారికి కాగడా హారతి ,పంచామృత ఫలాభిషేకం, శుద్ధోదక స్నానం, విశేష అలంకరణ, పాద పూజ, సాయి అష్టోత్తర శత నియమావళి, మధ్యాహ్న హారతి తదుపరి ఆలయ అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తిచే తీర్థ ప్రసాద వినియోగం అనంతరం అన్న ప్రసాద"షుమారు 4000 మందికి" వితరణ జరిగింది. గత వారం రోజులుగా నిర్వి రామంగా జరుగుతున్న సాయి సంకీర్తన నామం ఈరోజు పూర్తి అయినది. పై కార్యక్రమాలకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, కమిటీ సభ్యులు నేతృత్వం వహించగా భక్తులు విశేషంగా హాజరైనారు

# ట్రిపుల్ ఐటీలో ముగిసిన సర్టిఫికెట్ల పరిశీలన



**నూజివీడు, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, మరియు ఒంగోలు క్యాంపస్లలో ఆరేళ్ల సమీకృత బి.టెక్ ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు ప్రత్యేక కేటగిరీలకు సంబంధించి సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఈరోజు తో ముగిసింది. వివరాల ప్రకారము ఎన్సిసి కేటగిరీలో 1141 మందికి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో 162 మందికి, క్యాప్ విభాగంలో 167 మందికి, దివ్యాంగులు విభాగంలో 249 మందికి మరియు క్రీడా విభాగంలో 796 మందికి, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జరిగినట్లు ఆర్జీయూకేటీ అడ్మిషన్స్, కన్వీనర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ తెలియజేశారు. (జనరల్ కౌన్సిలింగ్) క్యాంపస్ ల వారీగా ఎంపిక కాబడిన విద్యార్థుల తుది జాబితా 11-7-2024న విడుదల చేయబడుతుంది.ఎంపికైన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన నూజివీడు ప్రాంగణం : జూలై 22, 23 తేదీల్లో ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ) : జూలై 22, 23 తేదీల్లో ఒంగోలు ప్రాంగణం : జూలై 24, 25 తేదీల్లో (ఇడుపులపాయ ప్రాంగణం) శ్రీకాకుళం ప్రాంగణం : జూలై 26, 27 తేదీల్లో జరుగుతాయని తెలియజేశారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని

# పూర్తి చెయ్యండి



**నూజివీడు, జూలై 5 (ఆంధ్రత్రిక) ;** అన్నపూర్ణగ పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో జల వనరులను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని అలాంటి శాఖకు వన్నెతెచ్చేలా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు పనిచేస్తారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు నిమ్మల రామానాయుడు ను ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జలవనురుల శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు కనీసం పోలవరం కాలువ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని కూడా తరలించలేని అసమర్థ ప్రభుత్వాన్ని గతంలో మనం చూసామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం కాలువలకు ఎత్తిపోతల మోటార్లను ఆన్ చేయించి కాలువలకు తిరిగి జలకళ వచ్చేలా చేశారన్నారు దీంతో గోదావరి కృష్ణ జలాల్లో వేలాది ఎకరాల పంట భూములకు సాగునీరు అంది మార్గం సుగమమం అయిందన్నారు,అదే సందర్భంలో మెట్ట ప్రాంతం అయినటువంటి నూజివీడు నియోజకవర్గం తో పాటు తిరువూరు మైలవరం నియోజకవర్గం భూములకు సాగునీరు అందించి స్థిరీకరించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిని పూర్తిచేసేందుకు కృషి చేయాలన్నారు గత ప్రభుత్వం చింతలపూడి పూర్తిగా పట్టించుకోకుండా పాగలు వేసిందని ఫలితంగా నూజివీడు నియోజకవర్గం లో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు చింతలపూడి సర్వేగంగా పూర్తిచేసి నాగార్జునసాగర్ ఎడమ కాలువ టైలెండ్ ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన ముద్రబోయిన



**నూజివీడు, జూలై 5 (ఆంధ్రత్రిక) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకున్న నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతో కలసి ముందడుగు వేయాలన్నారు ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గంలోని రైతు సమస్యలను నారా లోకేష్ దృష్టికి ఆయన తీసుకువెళ్లారు.

## శ్రీవిరాట్ విశ్వకర్మ ఫెడరేషన్ నగర అధ్యక్షులుగా పెదప్రోలు బాలసుబ్రహ్మణం నియామకం



**విజయవాడ పశ్చిమ, జూలై 5, (ఆంధ్రపత్రిక) :** ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ విజయవాడ నగర అధ్యక్షునిగా పెదప్రోలు బాలసుబ్రమణ్యం నియమితులయ్యారు. అసోసియేషన్ ఫౌండర్ జైన్ కుమార్ ,జాతీయ కార్యదర్శి జగదీష్ ఆచార్య 2022 జూన్ 26 నుండి 2024 జూన్ 25 వరకు రెండు సంవత్సరాల కాల పరిమితి పూర్తయిన సందర్భంగా విజయవాడ నగర అధ్యక్షుడిగా మరొకసారి పెదప్రోలు బాలసుబ్రమణ్యాన్ని నియమిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ యూత్ ప్రెసిడెంట్ పెదప్రోలు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని చెప్పారు . ఎలాంటి సమస్య కొరకైనా,కమ్యూనిటీ( క్యాస్ట్) సర్టిఫికెట్ల గురించి సెల్ నెంబర్ 7036114154 ను సంప్రదించాలని తెలిపారు.

## ఆక్వా రైతుల సహకారంతో

# రహదారికి మరమ్మత్తులు







**కలిదిండి జూలై 5 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో గురవాయపాలెం నుంచి పెద్దలంక వరకు ప్రధాన రహదారి గుంతలతో అస్తవ్యస్తంగా మారి ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులు కష్టాన్ని ఇబ్బందిని, చూసి చలించి పోయిన ఎన్డీఏ కూట మి నాయకులు ఆక్వా రైతుల సహకారంతో శుక్రవారం రహదారి మరమ్మత్తులు పనులు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఇలాంటి దాతలు సహకారంతో మరింత పెరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడపాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో పాలకులు ఇలాంటి అభివృద్ధి పనులు చేయరు.చేయటానికి ముందుకు వచ్చిన దాతలను చేయకుండా అడ్డుకున్నారు. అడ్డుగోడమే కాకుండా అక్రమ కేసులు కూడా పెట్టడం కూడా జరిగిందన్నారు. వారికి పరిపాలించడం చేతకాకే ప్రజలు మొహం చాటేసారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగి రాజు, మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని ) మాజీ ఏఎంసీ చైర్మన్ తాడినాడ బాబు, పోసిన పాపారావు గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజ్ శ్రీనివాసరావు, రెడ్డి చక్రవర్తి,కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం నిమిత్తం దీవెన ఫౌండేషన్ ఆర్థికసాయం



**విజయవాడ పశ్చిమ, జూలై 5, (ఆంధ్రపత్రిక) :** బ్లడ్ ఇన్ఫెక్షన్ హైపోతెర్మియా వ్యాధితో బాధపడుతున్న 10 రోజుల పాప కు వైద్యం కోసం సాయం అందించారు. సత్యనారాయణపురం రామకోటి మైదానం కు చెందిన రోజు వారి కూలి పనులు చేసుకునే తల్లిదండ్రులు మహాలక్ష్మి తేజ దంపతులు తమ పాపకోసం ఇప్పటికే చాలా ఖర్చు చేసి, సహాయము కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది. ఈరోజు విజయవాడ సిటీపోలీస్‌వారి దీవెన ఫౌండేషన్ తరపున 10వేల రూపాయల ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ నాగబాబు, రమణా నాయక్ హాస్పిటల్ కు వెళ్లి అందించడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## పంచముఖి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ, జూలై 5, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ప్యాక్టరి ఎదురుగా ఉన్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచ ముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం బహుళ అమావాస్య సందర్భంగా విశేషముగా చండీ హెూమము ,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించారు. ఈ అమావాస్య చాలా విశేష కరమైనదయినందున ఆరుద్ర నక్షత్రంతో కూడిన అమావాస్య సందర్భంగా రామలింగేశ్వర స్వామివారి జన్మ నక్షత్రం మరియు అమ్మవారి ప్రీతికరమైన రోజున వల్ల చాలా విశేషంగా చండీహెూమ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహకు చండీ పరదేవత అనుగ్రహకు పాత్రులయ్యారు అలాగే మాధ్యనీక సమయంలో వందలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమము నిర్వహించారు.




# పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** బందరు పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల ఏర్పాటుకు భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పోర్టు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు, పోర్టు కనెక్టివిటీ రోడ్డు రైలు మార్గాల ఏర్పాటుకు భూ సేకరణ సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ బందరు పోర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగవంతం గావించాలన్నారు. ముఖ్యంగా బందరు పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. తదుపరి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందరు ఆర్డీఓ ఎం వాణి, మ్యారీ టైం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య, ఏఈ రామకృష్ణ, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెంట్ తేజేశ్వరరావు, మేఘా ప్రతినిధులు రాఘవేంద్ర, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.



# దటీజ్ కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

### అతిసారపై అప్రమత్తం..!
### కృష్ణాజిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన.
### పల్లెల్లో తాగునీటి సరఫరాపై ఆరా.!
### శుక్రవారం సుల్తాన్ నగరం, ఆకుమర్రుల్లో ఆకస్మిక పర్యటన

**మచిలీపట్నం జూలై 5 (ఆంధ్రపత్రిక) :** కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాకు వచ్చి మూడు నెలలు పూర్తి అయింది. తనదైన శైలిలో జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకో ఒవడం, ఎంత తీసుకోవడం ప్రజల్లో ఆనందాన్ని నింపుతోంది. జిల్లాలోని ఏ గ్రామంలోనూ తాగు నీరు కలుషితమై, అతిసార ప్రబలకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలజీ అధికారులను



అప్రమత్తం చేశారు. శుక్రవారం బందరు మండలం సుల్తాన్ నగరం, ఆకుమర్రు గ్రామాల్లోని ఉపరిత జలాశయాలను ఆయన పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ ట్యాంకును శుభ్రం చేస్తున్నారా? త్రాగునీరు ఎలాగుందని స్థానికుడు చిట్టిబొమ్మ దుర్గా ప్రసాద్ ను అడిగారు. వారంలో రెండు రోజులు నీరు బాగుంటుందని, మిగతా రోజుల్లో నీరు పచ్చగా మారుతోందని స్థానికుడు చెప్పగా ఆ నీటిని తెప్పించుకొని ప్రయోగశాలలో పరీక్షలు చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అన్ని ట్యాంకులను తప్పకుండా శుభ్రం చేస్తున్నారా? లేదా ఫోటోలు తీసి పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి పైపులైన్లు లీకేజీ ఉంటే గమనించాలని, ఎలాంటి లోపం లేకపోతే ధ్రువీకరణ పత్రం పొందాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అన్ని పైపులైన్లను పరిశీలించాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్ కు సూచించారు. తాను తరచూ గ్రామాల్లో పర్యటిస్తానని, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో విస్తృత పర్యటన చేస్తున్న గ్రామస్తులు నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ వారితో సంభాషించడం పట్ల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



### డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టిన

# మున్సిపల్ సిబ్బంది

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు తక్షణమే పనులు ప్రారంభించిన మున్సిపల్ సిబ్బంది

**నూజివీడు, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా గురువారం ప్రమాణం చేసిన అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్స్ లేవనెత్తిన ముఖ్యమైన సమస్యల్లో ఒక్కటైన మురిగి నీటి కాలువ పూడికల సమస్యను విన్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి తక్షణమే డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి



ఆదేశాలతో తక్షణమే స్పందించిన మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శుక్రవారం పట్టణం లోని కొన్ని వార్డులలో పూడికల తీసివేత పనులు తక్షణమే చేపట్టడంతో స్థానిక ప్రజలు మంత్రివర్యులకు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలను తెలిపారు. నగరంలో ఇకనుండి డ్రైనేజీ సమస్య తీరి దోమల బెడద లేకుండా పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణములో జీవిస్తామని నగర ప్రజలు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

### యూపీఎస్సీ ఈపీఎఫ్‌వో, ఈఎస్ఐసీ

# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

*- ఈ నెల 7న విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి*
*- 25 కేంద్రాల్లో 7,834 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు*
*- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన*



**విజయవాడ, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** ఈ నెల 7వతేదీ ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించనున్న ఈపీఎఫ్‌వో-పర్సనల్ అసిస్టెంట్, ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. యూపీఎస్సీ ఈ నెల 7న ఈపీఎఫ్‌వోలో పర్సనల్ అసిస్టెంట్, ఈఎస్ఐసీలో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ సృజన శుక్రవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరిశీలకులు అశోక్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి లైజన్ కమ్ రూట్ ఆఫీసర్లు, పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్లు, సహాయ సూపర్ వైజర్లు తదితరులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విజయవాడలో తొమ్మిది కేంద్రాల్లో ఈపీఎఫ్‌వో, 16 కేంద్రాల్లో ఈఎస్ఐసీ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపీఎఫ్‌వో పరీక్షకు 2,401, ఈఎస్ఐసీ పరీక్షకు 5,433 మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు ఈపీఎఫ్‌వో-పర్సనల్ అసిస్టెంట్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు 25 మంది లైజన్ కమ్ రూట్ అధికారులు, 25 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సహాయ సూపర్‌వైజర్లు పరీక్ష నిర్వహణను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరం మేరకు పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖను, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో అదనపు బస్సులను నడపాలని ప్రజా రవాణా అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీల నిఘాకు, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేయాలని.. తాగునీరు అందుబాటులో ఉంచడం, మరుగుదొడ్ల వంటి ఏర్పాట్లు ముఖ్యమన్నారు. అభ్యర్థులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించేలా చూడాలని కలెక్టర్ సృజన స్పష్టం చేశారు. సమావేశంలో కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య శిక్షణా మండలి కార్యదర్శిగా విజయ కుమార్

**విజయవాడ, జూలై 5 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శిగా వి విజయకుమార్ నియమితులయ్యారు. సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ బి నవ్య ఈ మేరకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న డాక్టర్ రమణబాబు పదవీ విరమణ పొందగా, నెల్లూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గా బాధ్యతలలో ఉన్న విజయకుమార్ కు అవకాశం లభించింది. సాంకేతిక విద్యా శాఖలో 1982లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లెక్చరర్‌గా చేరిన విజయకుమార్ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. కందుకూరు, గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. మరో వైపు సాంకేతిక విద్యా శాఖ నేతృత్వంలో జరిగే విభిన్న కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియకు ఛీఫ్ క్యాంప్ అఫీసర్ గా కూడా ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.



## రైతులకు వెన్నంటి ఉండే లక్ష్యంతో గోద్రెజ్ ఆగ్రోవెట్

**గుంటూరు జూలై 5 (ఆంధ్రపత్రిక) ;** గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇటీవల తమ చానల్ భాగస్వాముల కోసం నిర్వహించిన కార్యక్రమంలో మూడు కొత్త ఉత్పత్తులను ప్రకటించింది. మొక్కజొన్న, వరికి సంబంధించి ప్రస్తుతమున్న హైబ్రీడ్ విత్తనాల పోర్ట్‌ఫోలియోను మరింత పటిష్టం చేస్తూ కంపెనీ మొక్కజొన్నలో జీఎంహెచ్ 6034, జీఎంహెచ్ 4110లను, వరిలో నవ్యను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. తద్వారా తమ ఆర్అండ్‌డీ సామర్థ్యాలను పూర్తి స్థాయి లోవినియోగించుకోవడంపై, ప్రతికూల వాతావరణ పరిస్థితులను మరింతగా ఎదుర్కొనే హైబ్రీడ్‌లను ఉత్పత్తి చేయడంపై తమకుగల నిబద్ధతను పునరుద్ఘాటించింది. భారతీయ రైతాంగానికి సేవలందించడం, వారి అభ్యున్నతికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతను ఈ ఉత్పత్తులు పునరుద్ఘాటిస్తాయి.




## ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా 'జానకి రామయ్య గారి ఇంట అమ్మాయిగారు

**అమరావతి, జూలై 5(ఆంధ్రపత్రిక) ;** ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా బాపట్ల వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. మీ అభిమాన జీ తెలుగు సీరియల్స్ అమ్మాయిగారు, జానకిరామయ్యగారి మనవరాలు నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలుగు ఇటీవల బాపట్లలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదక రమైన అనుభవాన్ని అందించింది ఈ కార్యక్రమం ఆదివారం జి తెలుగులో ప్రసారం కానుంది. నటి గౌతమి వ్యాఖ్యాతగా వ్యవహ రించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జి తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న అమ్మాయిగారు, జానకి రామయ్యగారి మనవరాలు నటినటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. రెండు సీరియల్స్ నుంచి హాజరైన నటీనటుల ఆదిరిపోయే ఎంట్రీతో ఆరంభమైన కార్యక్రమం కోలాహలంగా సాగింది. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ సభ్యులు నరేంద్రవర్మ హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ వేదికపై ఓ వికలాంగురాలిని సన్మానించి సమాజ స్ఫూర్తి మద్దతును తెలియజేశారు. డ్రామా జూనియర్స్ పిల్లలు ప్రముఖ నటులు చిరంజీవి, బాలకృష్ణ మేనరిజంతో చేసిన అల్లరి అందరినీ కడుపుబ్బా నవ్వించింది. ఈ ఆదివారం రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో... తప్పక చూడండి!




### ప్రప్రథమ కలెక్టర్ హిమాన్షు శుక్ల బదిలీపై

# కోనసీమ వాసుల ఆవేదన



**విజయవాడ, జూలై 5 (ఆంధ్రపత్రిక) ;** అనగనగా ఒక చిరు నవ్వుల రారాజు కరెక్ట్ గా రెండు ఏళ్ల 3 నెలలు క్రితం మా జిల్లాకి వచ్చారు జిల్లాలు విడిపోవడం ఆ రారాజు రావడం ఎక్కడ ఏమి ఉందో కుడా తెలియని గందర గోళం గజి బిజిగా ఉన్న సమయం ఆయన ఉండాడానికి కుడా ఆఫీసు కుడా లేని జిల్లా హెడ్ క్వార్టర్స్ అయోమయం అసలే చీకటి గాఢ అంధకారం అన్న చందన ఉంది కొత్త జిల్లా ఆతరువాత వెంటనే వరదలు మా కోనసీమ ను ముంచెత్తిన పరిస్థితులు ఐన రారాజు అధైర్య పడలేదు మొత్తం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడిక్కడ వరద ఉధృతి నీ పరిశీలిస్తూ ప్రజా అవసరాలకు అనుగుణంగా వారికి ఏమి కావాలో చూసే ఏర్పాట్లు చేసి అందరి మన్నలను పొందిన ఆ రారాజు వరదలు ఐపోయి వర్షాలు కురిసి రైతులు పంట నష్టాలు నీ దృష్టిలో ఉంచుకొని వ్యూహాలు రచించి రైతులు పంట లు బాగా పండాలి అంటే దిగువాలి వ్యవస్థ మెరుగు పరచడానికి సియస్అర్ నిధులు కేటాయించి డ్రెయిన్లు ఆధునీకరణ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఒకటి రెండు కాదు ఆయన రెండు కాజ్ వేలు కట్టిస్తే అతని పేరు పెడుతుంటే నా పేరు వద్దు రామసేతు లు గా నామకరణం చేయండి అని అభివర్ణించిన దీరో ధాతుడు శ్రీరామ చంద్రుడు మా రాజు రారాజు అతనే కోనసీమ జిల్లా ప్రప్రథమ కలెక్టర్ హిమాన్షు శుక్ల బదిలీ తీరని బాధను కలిగించినకానీ ఉద్యోగదర్మం నిర్వర్తించాలిమరి మళ్ళీ ఏదైనా అవకాశం ఉంటే మా జిల్లా అభివృద్ధికి తొడపాలి కోరుకుంటూ కోనసీమజిల్లా ప్రజలు.

## బెస్పోక్ ఏఐ డేస్ ఆఫర్లను ఆవిష్కరించిన శామ్‌సంగ్

**విజయవాడ, జూలై 5 (ఆంధ్రపత్రిక) ;** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తన బెస్పోక్ ఏఐ ఆధారిత డిజిటల్ ఉపకరణాల శ్రేణిపై అద్భుతమైన ప్రమోషన్‌లను ప్రకటించింది. ఈ ఆఫర్‌లతో, శామ్‌సంగ్ ఏఐని డెమోక్రటైజ్ చేయడం, దాని డిజిటల్ ఉపకరణాలను వినియోగదారులకు మరింత అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. శామ్మీసంగ్ యొక్క కొత్త శ్రేణి బెస్పోక్ ఉపకరణాలు, టాస్క్‌లను క్రమబద్ధీకరించడానికి ఏఐని సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా స్మార్ట్ లివింగ్‌ను ప్రారంభిస్తాయి. ఈ నెల 5 నుండి, వినియోగదారులు తదుపరి పది రోజుల పాటు ఏఐ ఆధారిత జీవన ప్రయోజనాల కొరకు ప్రత్యేక డీల్‌ల ప్రయోజనాన్ని పొందవచ్చు.




## చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న పిపిఎస్ మోటర్స్

**విజయవాడ, జూలై 5 (ఆంధ్రపత్రిక) ;** దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థలలో ఒకటైన, అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూప్‌లో భాగమైన పిపిఎస్ మోటర్స్, 40 వేల ఫోక్స్‌వేగన్ వాహనాలను విక్రయించటం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశపు మొట్టమొదటి బహుళ రాష్ట్ర డీలర్‌గా అవతరించినట్లు వెల్లడించింది. భారతదేశంలో ఫోక్స్‌వేగన్ కోసం అతి పెద్ద టచ్ పాయింట్‌ల నెట్‌వర్క్‌ను పిపిఎస్ మోటర్స్ కలిగి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి ఐదు రాష్ట్రాల్లో 33 టచ్ పాయింట్‌లు విస్తరించి ఉన్నాయి.




## కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ

**కానూరు (బందరు మండలం) జూలై 5 (ఆంధ్రపత్రిక) :** శుక్రవారం కానూరు సచివాలయ ప్రాంగణంలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ కౌలు రైతుల కార్డ్స్ (సి సి ఆర్ సి) గురించి రైతులందరితో సమావేశం ఏర్పాటు చేసి కార్డ్స్ గూర్చి వారికి అవగాహన కలిగించడం జరిగింది. కూటమి ప్రభుత్వం రైతు రైతు సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది అన్నారు. ఈ సమావేశానికి పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, బోలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, ఈవన సత్యనారాయణ, మోకా వెంకన్న, వంకా వీరాంజనేయులు హాజరయ్యారు.



### ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా

# కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు

**బంటుమిల్లి 05 జూలై (ఆంధ్రపత్రిక) :** స్థానిక మండల పరిధిలోని బంటుమిల్లి, పెద్ద తుమ్మిడి, అర్తమూరు, ప్రాంతాలలోని పశు వైద్య కేంద్రాల నందు ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా శనివారం అనగా 6/7/2024 వ తేదీన పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయునున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ స్ఫూర్తి పత్రిక ప్రకటనలో తెలియజేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు బంటుమిల్లి, పెద్ద తుమ్మిడి,,అర్తమూరు,, ప్రాంతాలలోని పశు వైద్యా కేంద్రాల నందు పెంపుడు కుక్కలన్నింటికీ ఈ టీకాలు వేస్తారని తెలిపారు తమ కుక్కలకు టీకాలు వేయించవలసిన వారు ఆధార్ మరియు ఫోన్ నెంబర్ నమోదు చేయించుకోగలరని డాక్టర్ తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని జంతు ప్రేమికులు వినియోగించుకోగలరని డాక్టర్ స్ఫూర్తి కోరారు.

# రైతులకు మిర్చి విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**గుంటూరు : జులై 05 (ఆంధ్రపత్రిక) :** వ్యవసాయ కమిషనర్, గుంటూరు వారి ఆదేశముల మేరకు శుక్రవారం నుండి ప్రత్యక తనిఖీ బృందాలు విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ వారితో కలిసి, రెండు టీములుగా ఏర్పడి గుంటూరు జిల్లాలో విత్తనముల, పురుగుమందుల, ఎరువుల ఉత్పత్తిదారులు మరియు అమ్మకం దారుల దుకాణాలను తనిఖీ చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ బృందాలు 6 విత్తన ఉత్పత్తి దారుల అమ్మకపు దారుల దుకాణాలను తనిఖీ చేసి, నిభందనలు పాటించని విత్తన అమ్మకపు దారుల విక్రయ కేంద్రములనందు 10.33 క్వింటాళ్ళ మిర్చి మరియు ప్రత్తి విత్తనములను సుమారుగా 28.31 లక్షల విలువ కలిగినవాటిని నిలుపుదల ఉత్తర్వులు జారీ చేసి నాణ్యతా ప్రమాణాల నిమిత్తమై 8 మిర్చి విత్తనముల శాంపిళ్లను సేకరించి పరీక్ష నిమిత్తము విత్తన లాబరేటరీ కి పంపటం జరిగినది. అదే విధముగా గుంటూరు జిల్లాలోని విత్తన ఉత్పత్తి దారుల అమ్మకపు దారులకు, మిర్చి విత్తనములను అధిక ధరలకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకొనబడునని, మరియు విత్తనముల నిల్వలను స్టాక్ బోర్డ్ నందు ప్రదర్శనగా ఉంచి రైతులకు అమ్మకపు బిల్లులు ఇవ్వ వలసినదిగా ఆదేశించటమైనది.



## ముస్లిం మైనార్టీ పిల్లలను బడులకు తీసుకురావాలి

**బాపట్ల జులై 5 (ఆంధ్రపత్రిక) :** ముస్లిం మైనార్టీ పిల్లలను తప్పకుండా పాఠశాలల్లో చేర్పించాలని రాష్ట్ర పరిశీలకులు మల్లికార్జున అన్నారు. శుక్రవారం మార్టూరు ఎంపియుపిఎస్ ఉర్దూ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా పాఠశాలలో చేరిన పిల్లలకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను ఆయన పరిశీలించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని దాన్ని కచ్చితంగా అమలు చేయమని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని ఉర్దూ పాఠశాలలో 560 మంది పిల్లలను మైనార్టీ డ్రైవ్ లో పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఉర్దూ అధికారి నజ్మా ఖాతున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ సీ ఓ సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### సంపూర్ణత అభియాన్ ప్రాముఖ్యతను

# ప్రజలకు తెలియచేయండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జూలై 05(ఆంధ్రపత్రిక):** కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ వారు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద వెనుకబడిన ప్రాంతాల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళ శిశువుల సంక్షేమం సంబంధిత 6 అంశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం మద్దికెర మండలంలోని కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గత సంవత్సరం జనవరిలో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం తీసుకొని రావడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం అమలు చేసేందుకు గాను 500 వెనుకబడిన మండలాలను ఎన్నుకోవడం జరిగిందని అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 15 మండలాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. 15 మండలాలలో కర్నూలు జిల్లా నుండి మద్దికేర, చిప్పగిరి, హొళగుంద మండలాలు ఎన్నిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం మొదటి ఫేస్ లో నీతి ఆయోగ్ సంస్థ వారు గుర్తించిన 6 అంశాల్లో సెప్టెంబర్ 30 వ తేది నాటికి 100 శాతం పురోగతి సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. వైద్య ఆరోగ్య శాఖకి సంబంధించి 3 ఇండికేటర్లు, ఐసిడిఎస్ శాఖకి సంబంధించి 1 ఇండికేటర్, వ్యవసాయ శాఖకి సంబంధించి 1 ఇండికేటర్, డి ఆర్ డి ఎకి సంబంధించి 1 ఇండికేటర్ మొత్తం 6 ఇండికేటర్లు (అంశాలు) ఉన్నాయన్నారు. వ్యవసాయ శాఖ మినహాయించి మిగిలిన అంశాల్లో ఇప్పటికే 80 శాతం పురోగతి సాధించామని, సెప్టెంబర్ 30వ తేది నాటికి 100 శాతం పురోగతి సాధించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీల యాంటినేటల్ రిజిస్ట్రేషన్‌లో 92 శాతం పురోగతి సాధించామని, సెప్టెంబర్ లోపు 100 శాతం రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్స్ మిస్ కాకుండా చూసుకోవాలన్నారు. సప్లిమెంటరీ న్యూట్రిషన్‌కి సంబంధించి గర్భిణీ మహిళలు ఎవ్వరైతే రిజిస్ట్రేషన్ చేసుకున్నారో సంబంధిత గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా హిమోగ్లోబిన్ టెస్ట్ చేయడంతో పాటు విటమిన్ డెఫిషియన్సీ ఉన్నట్లయితే సప్లిమెం టరీ న్యూట్రిషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నా అన్నారు. జడ్పిటిసి, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధిలు మద్దికేర మండలంలో కాలేజీ లేదనే విషయాన్ని తన దృష్టికి తీసుకొని వచ్చారని ఉన్నత అధికారులతో చర్చించి జూనియర్ కానీ డిగ్రీ కాలేజ్ గాని తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పత్తి కొండ శాసనసభ్యులు కెఇ. శ్యాం కుమార్ ,మాట్లాడుతూ అస్పి రేషనల్ బ్లాక్ (సంపూర్ణత అభియాన్) కార్యక్రమాల ద్వారా గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. అదే విధంగా వ్యవసాయానికి సంబంధించి భూసార పరీక్ష కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన భూసార పరీక్షలు నిర్వహించి లాభసాటి పంట పండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర నితీఅయోగ్ అధికారి శృతి సబర్వాల్ మాట్లాడుతూ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం క్రింద సంపూర్ణత అభయాన్ కార్యక్రమంలో పొందుపరిచిన 6 అంశాల్లో 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ అభియాన్ కిట్స్‌ను కలెక్టర్, పత్తికొండ శాసన సభ్యులు కేఈ.శ్యాం కుమార్, కేంద్ర నితీఅయోగ్ అధికారి శృతి సబర్వాల్ పంపిణీ చేశారు. యాస్పిరేషనల్ బ్లాక్ కు సంబంధించి ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ పోస్టర్ పై కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు, ఢిల్లీ నీతిఅయోగ్ అధికారి శృతి సబర్వాల్ సంతకాలు చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చదివిన పాఠశాలలో విద్యను అభ్యసించడానికి అర్హత సాధించిన విద్యార్థి వినయ్ కుమార్‌ను కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ శాసన సభ్యులు కెఈ శ్యాంబాబు శాలువతో సత్కరించారు. కార్యక్ర మంలో పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్డిఎ పిడి సలీం భాష, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, వ్యవసా య శాఖ అధికారి వరలక్ష్మి, మద్దికెర గ్రామ సర్పంచ్ సుహాసిని, ఎమ్ పిపి అనిత యాదవ్, జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల బస్సు డ్రైవర్లకు

# రహదారి భద్రత తరగతులు



**శ్రీకాళహస్తి ,జూలై 5 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి పట్టణంలోని మోటారు వాహన తనిఖీ అధికారి వారి కార్యాలయంలో, శ్రీకాళహస్తి పరిధిలోని అన్ని పాఠశాలల, కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడు మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనందున డ్రైవర్ లందరూ బస్సు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అతివేగంగా వాహనాన్ని నడుప రాదని, వాహనాన్ని నడిపేటప్పుడు సెల్ ఫోన్లు వాదరాదని తెలిపారు. ప్రతి వాహనంతో పాటు తప్పనిసరిగా ఒక అటెండర్ ఉండాలని, విద్యార్థులు వాహనాన్ని ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వారికి సహాయపడాలని తెలిపారు. డ్రైవర్లకు వాహనాన్ని నడుపడంలో కనీసం ఐదు సంత్సరాల అనుభవం ఉండాలని, వయస్సు 60 సంవత్సరాలకు మించరాదని తెలిపారు. ప్రతిరోజు వాహన కండిషన్ చూసుకొని ఎప్పటికప్పుడు సరిచేసుకొనవలెనని తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైవర్ల యొక్క ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో రవాణా చేయరాదని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారికి పాఠశాల బస్సుల విషయంలో ఏమైనా ఫిర్యాదులు ఉన్న ఎడల పరిష్కరించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని బస్సు ఎక్కించినప్పుడు, బస్సు నుండి తిరిగి వచ్చినప్పుడు జాగ్రత్తగా తీసుకువెళ్లాలని తెలియజేశారు. పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ జాగ్రత్తలు తీసుకున్నప్పుడే విద్యార్థులు క్షేమంగా పాఠశాలలకు వెళ్లి రావడానికి వీలు కలుగుతుందని తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు అలాగే డ్రైవర్లు నిబంధనలు పాటించి విద్యార్థులను క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఇందులో ఎలాంటి పొరబాట్లకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# ఉపాధి హామీ అధికారులపై ఆగ్రహం

**డ్వామ ప్రాజెక్ట్ డైరెక్టర్**



**ఎమ్మిగనూరు, జూలై 5(ఆంధ్రపత్రిక):** ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టిన ఉపాధి హామీ కూలీల తీరుపైఅధికారులపై డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ భవనం ఎదుట 17 విడత జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సామాజిక తనిఖీ భాగంగా మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి, డీఆర్పిలు నిర్వహించిన పోట్లను ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ అత్యధికంగా కడిమెట్ల పంచాయతీలో అత్యధికంగా రికవరీ 1,93,898/-, మరియు ఫైన్ 7500/- మిగతా గ్రామాలు అన్నీ కలిపి మొత్తం 206298/- మరియు 18500/- రికవరీ చేయవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఉపాధి హామీ కింద లక్షలను సాధించడంలో అలసత్వం వహించిన అధికారులపై జిల్లాలో మొత్తం 78 మంది ఉపాధి పథకం అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలియజేశారు. ప్లాంటేషన్ విషయంపై కరువు కారణంగా కొన్ని పాడైపోయిన సంగతి తెలిసిందే. మిగిలిన మొక్కలు ఎమైయ్యావి అధికారులపై చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ మాధవి లత, డి వివో విజయ్ కుమార్, ఏపీడి అల్లిపిర, ఎంపీడీవో కొండన్న, ఎస్ఆర్పి ఆవులయ్య, ఏపీవో విజయమోహన్, సోషల్ ఆడిట్ డిఆర్పిల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది సిబ్బంది ఈ సి, టి ఏ లు, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

### నూతన నేర చట్టాలపై

# ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం వర్క్‌షాప్



**విజయవాడ,జూలై 05(ఆంధ్రపత్రిక):** దేశ న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు నూతన నేర చట్టాలు దోహదపడతాయని విజయవాడ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో నూతన నేర చట్టాలపై ఏపీఎస్ ఆర్టీసీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ఒక రోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నూతన నేర, న్యాయ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం జూలై 1 వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాల్లో ముఖ్యంగా ఎఫ్ఐఆర్ భౌగోళిక పరిధిని విస్తృతం చేశారని అలాగే ఈ ఎఫ్ ఐ ఆర్ ను మొబైల్ ద్వారా కూడా నమోదు చేయవచ్చన్నారు. బాధితులకు 90 రోజుల్లోపు సత్వర న్యాయం అందేలా ఈ చట్టాలు దోహదపడతాయని తెలిపారు. కొత్త చట్టాల్లో ప్రభుత్వం మహిళలు, చిన్నారులపై నేరాలకు ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్స్ అదనపు డైరెక్టర్ బి. రామకోటేశ్వరరావు మాట్లాడుతూ, నూతన చట్టాలు దేశంలోని నేర న్యాయ వ్యవస్థకు అత్యంత కీలకమని, చట్టాల ఆవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమాచార, ప్రసార మాధ్యమాల ద్వారా, నూతన చట్టాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే నూతన చట్టాల్లోని వివిధ సెక్షన్లు, శిక్షలు గురించి ఆయన వివరించారు. ఈ సందర్భం గా నూతన నేర చట్టాలపై విజయవాడ పత్రికా సమాచార కార్యాలయం- పిఐబి రూపొందించిన సంక్షిప్త సమాచార ప్రత్యేక సంచికను ఆకాశవాణి విజయవాడ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు, ఆకాశవాణి ప్రాంతీయ విభాగాధిపతి శ్రీసాయి వెంపాటి తో కలిసి వారు విడుదల చేయడంతో పాటు ఆకాశవాణి సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆకాశవాణి విజయవాడ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు మాట్లాడుతూ ఆకాశవాణి సిబ్బందికి నూతన నేర చట్టాలపై అవగాహనా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డా.జి. కొండల రావు, ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమం విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు, మీడియా కమ్యూనికేషన్ అధికారి హెన్రీ రాజ్, గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ రమేష్ చంద్ర, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఎస్. రాము, ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగంలో పనిచేసే 26 జిల్లాల పాత్రికేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తొర్రిగడ్డ పంపింగ్ స్కీము నుండి

# నేడు సాగునీరు విడుదల

**ఎమ్మెల్యే బత్తుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు**



**కోరుకొండ, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం నుండి శనివారం రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ, రాజనగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సాగునీటిని విడుదల చేయనున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు సీతానగరం మండలం ఎంపీడీవో కార్యాలయం నందు జరిగే సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొంటారు.

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్లను ఢిల్లీలో కలిసిన

# వికోట తేదేపా నేత చౌడప్ప



**వి.కోట, జూలై 05(ఆంధ్రపత్రిక):** చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావును స్థానిక తెలుగుదేశం సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ చౌడప్ప దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం కలిశారు. పార్లమెంటు సమావేశాల అనంతరం మర్యాద పూర్వకంగా కలిసి వికోటకు సంబంధించిన స్థానిక సమస్యలు, బైపాస్ తదితర అంశాలపై చర్చించి, అభివృద్ధికి సహకరించాలని చౌడప్ప కోరారు. ఇందు కు ఎంపీ సానుకూలంగా స్పందించారన్నారు.

# ముకేశ్వర దేవాలయంలో ప్రదోష పూజలు



**శ్రీకాళహస్తి,జులై 5 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి మండలం వేడాం పంచాయతీలో వెలసివున్న మూకేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రదోష పూజలు,రుద్రాభిషేకం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ సభ్యుడు రాజ్ కుమార్ ఆద్వర్యం లో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మి నరసింహ శర్మ ఘనంగా పూజాతికాలు నిర్వహించి స్థల పురాణము, విశేషాధికాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసైనికుడికి బత్తుల వెంకటలక్ష్మి పరామర్శ



**కోరుకొండ, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం కోరుకొండ గ్రామానికి చెందిన పెమ్మాడ సతీష్ ఇటీవల ప్రమాదంలో కాలికు గాయమైందని విషయం తెలుసుకుని,జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గం వీరమహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా సతీష్‌ని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆంధ్ర రాష్ట్రానికి మొట్టమొదటిగా

# తూర్పు ఔటర్ రింగ్ రోడ్డు



**విజయవాడ,జూలై 05(ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టి నెలరోజులు కూడా గడవక పోయిన కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఔటర్ రింగ్ రోడ్డు, ఎన్టీఆర్ యూనివర్సిటీ దగ్గర నుండి నిడమానూరు వరకు ఫ్లైఓవర్‌ను సాంక్షన్ చేపించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాద్(చిన్ని)చిత్రపటాలకు జిల్లా పార్టీ కార్యాలయం, ఆటోనగర్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయ కులు మాదిగాని గురునాధం,మాజీ కార్పొరేటర్ నరసింహ చౌదరి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టి నెల రోజులు కాకముందే కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆంధ్ర రాష్ట్రానికి మొట్టమొదటిగా తూర్పు ఔటర్ రింగ్ రోడ్డు ఎన్టీఆర్ యూనివర్సిటీ దగ్గర నుండి నిర్మాణం వరకు ఫ్లైఓవర్ శాంక్షన్ చేపించడం శుభ పరిణామం అన్నారు. అలాగే పశ్చిమ రింగ్ రోడ్డు నిర్మాణానికి కనెక్టివిటీగా రహదారి కోసం రివ్యూ చేయడం జరిగిందని, అమరావతి రాజధానికి కనెక్టివిటీ ఈ నిర్మాణాలు జరుగుతు న్నాయన్నారు. వీటి డీపీఆర్లు త్వరలోనే రూపు దాల్చుకుంటాయని, ఆరు నుండి ఎనిమిది లైన్ల వరుస రహదారి నిర్మాణం కూడా అమరావతికి కనెక్టివ్‌గా సాంక్షన్ చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాద్ చిన్ని కేంద్రమంత్రి నితిన్ గట్కరి దగ్గర చర్చలు జరిగిన పిమ్మట ఎన్డీఏ ప్రభుత్వం పచ్చ జెండా ఊపడం జరిగిందన్నారు. ప్రధానంగా విజయవాడలో పొల్యూషన్ లేకుండా చేయడం కోసం అమరావతి శరవేగంగా అభివృద్ధి చేయడం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఒక ఉద్యోగు లుగా మారడం కోసం కూలీలకు ఉపాధి కల్పించడం కోసం ఆకాశానికంటుకుంటున్న విధంగా నిర్మాణాలు మెట్రో ట్రైన్లు అమరావతికి కనెక్టివిటీ అయ్యే విధంగా ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా శరవేగంగా అభివృద్ధి పథంలో ,స్వర్ణయుగ నిర్మాత చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు అందరూ ఇదే కోరుకుంటున్నారని, దానికి నిదర్శనం గత ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు అన్నారు. జగన్ రెడ్డి అభివృద్ధి నిరోధకుడు కాబట్టే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా తిరస్కరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శులు చెన్నుపాటి గాంధీ, ఎస్ ఫిరోజ్, నాయకులు సోలంకి రాజు జైన్, గొల్లపూడి నాగేశ్వరరావు, కత్తుల మణికంత, పామర్తి కిషోర్ బాబు, చిట్టా నిర్మల,అబీద్ హుస్సేన్,ఎస్ ఎం ఫైజాన్, చార్లెస్, ఖలీల్, మోహన్రావు, డాక్టర్ విశ్వనాథ్, కోడూరు ఆంజనేయ వాసు, జాస్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల పిల్లల బోధనపై

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**తొట్టంబదేడు ,జూలై 5 (ఆంధ్రపత్రిక):** దివ్యాంగుల పిల్లల బోధన పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐ .ఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలంలోని బసవయ్య పాలెం గ్రామంలో ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవిత కేంద్రంను ఐ .ఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డిలు శుక్రవారం సందర్శించారు. ఇక్కడ ఉన్న దివ్యాంగుల పిల్లల బోధన, వారి శిక్షణ ఎలా ఇస్తున్నారు మొదలైన విషయాలును అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు వివిధ ఉపకరణాలు అందించడంలో సమగ్ర శిక్ష ముందంజలో ఉంటుందని, పిల్లలకు ప్రణాళికాబద్ధంగా శిక్షణ ఇచ్చినట్లయితే అయితే వారిలో మంచి నైపుణ్యతను చవిచూడవచ్చు నని చెప్పడం జరిగింది. అదేవిధంగా సచివాలయ సిబ్బంది దివ్యాంగుల పిల్లలకు వస్తున్నటువంటి వ్యాధులను వాటిని ఏ విధంగా నివారించుకోవాలో విధి విధానాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు నాగరాజు, చైతన్య, సచివాలయ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొనడం జరిగింది.

### ఉల్లిపాయల ఆటో బోల్తా..

# అపస్మారక స్థితిలో ఆటో డ్రైవర్..



**బంటుమిల్లి, జూలై 5 (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లి మండలం నారాయణపురం నుండి పెదపట్నం వెళ్లే మలుపులో ఉల్లిపాయల ఆటో బోల్తా పడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో ములపర్రు గ్రామానికి చెందిన సుభాష్ చంద్రబోస్ అనే ఆటో డ్రైవర్‌కి తీవ్ర గాయాలు కాగా ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళగా స్థానికులు 108 ఫోన్ చేయగా 108 ద్వారా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు వైఎస్సార్ జిల్లాకు వైఎస్ జగన్..

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై చర్చించారు.కాగా, వైఎస్ జగన్ మరోసారి వైఎస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. శని వారం నుంచి మూడు రోజులపాటు ఆయన జిల్లాలో పర్యటిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. షెడ్యూల్ ప్రకారం.. శనివారం ఉదయం తాడేపల్లి నుంచి వైఎస్ జగన్ తన పర్యటనకు బయల్దేరతారు. తొలుత గన్నవరం నుంచి కడప ఎయిర్‌పోర్టు చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గంలో పులివెందుల వెళ్తారు. ఈ నెల 8వ తేదీన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. "పులిచింతల ప్రాజెక్టులో గతంలో 40 టీఎంసీలు నిల్వ ఉంచుకొని వాడుకునే వాళ్లం. ప్రస్తుతం పులిచింతలలో అర టీఎంసీ కూడా లేదు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు కొంచెం తాగు, సాగునీరు ఇవ్వగలుగు తున్నాం. ఐదేళ్లుగా నిర్వహణ సరిగా లేక పట్టిసీమ మోటార్లు పనిచేయడం లేదు. జగన్ పరిపాలన వల్ల జలవనరులశాఖ బాగా నష్టపోయింది. అసమర్థ పాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్ళ వెనక్కి వెళ్లాయి. పెండింగ్ ప్రాజెక్టుల పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. "ఈవీఎం బద్దలు కొట్టడం తప్పు కాదని జగన్ మాట్లాడటం దారుణం. ఈవీఎంలను బద్దలు కొట్టడమంటే ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడమే. ఈవీఎంలను ధ్వంసం చేసిన నిందితుడి తప్పేమీ లేదని జగన్ చేసిన వ్యాఖ్యలపై ఈసీ సుమోటోగా కేసు పెట్టాలని కోరుతున్నాం. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోకుండా ప్రజలనే తప్పు పడుతున్నారు. జగన్ ఇలాగే ఉంటే మొన్న మూడంకెల్లో రెండే మిగిలాయి. భవిష్యత్తులో రెండు నుంచి ఒక సంఖ్య మాత్రమే మిగులుతుంది" అని వ్యాఖ్యానించారు.

## గతంలో నిర్మాణాలు శూన్యం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. అమరా వతిలోని ఎమ్మెల్యేల క్వార్టర్స్, అసెంబ్లీ పరిసరాలను ఆయన పరిశీలించారు. స్పీకర్ వెంట ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్, విష్ణుకుమార్ రాజు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ స్పీకర్ హోదాలో నిర్మాణ దశలో ఉన్న ఎమ్మెల్యేల క్వార్టర్లను పరిశీలించినట్టు చెప్పారు.2014-19 మధ్య ఈ భవనాల నిర్మాణం వేగంగా జరిగిందన్నారు. వైకాపా పాలనలో నిర్మాణాలు ఒక్క అంగుళం కూడా ముందుకు పడలేదని విమర్శించారు. నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ కూడా దొంగలించారని ఆరోపించారు. వీటిని పూర్తిచేయడానికి రూ.380 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. రాబోయే 9 నెలల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్ పూర్తయ్యే విధంగా చూడాలని కోరామన్నారు. మిగిలిన రాష్ట్రాల్లో ఇటువంటి రాజధాని ఎక్కడా లేదని.. అధికారులు సహకరించి నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని సూచించారు.

## నిఘా వ్యవస్థను పటిష్టపరచాలి

(మొదటిపేజీ తరువాయి)

కల్యాణ్ ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్రచందనం డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 158 దుంగలు దొరికాయని, వాటి విలువ రూ.1.6కోట్లు ఉంటుందని అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. శేషాచలం అడవుల్లో నరికేసిన ఎర్రచందనం దుంగలను ఎక్కడెక్కడ దాచారో గుర్తించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లర్ల నెట్‌వర్క్‌ను నడిపిస్తున్న సూత్రధారులను పట్టుకోవాలని నిర్దేశిరచారు. రవాణా దశలో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతో పాటు ఎర్రచందనం కూలీలు, రవాణా దారులను తెరవెనుక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన కేసుల్లో ఎన్నింటిలో శిక్షలు పడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్‌లో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్రచందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా దృష్టి పెట్టాలన్నారు.

## ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికయ్యారు. ఈ ఇద్దరి నుంచి మాత్రమే నామినేషన్లు రావడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీలుగా ఉన్న సి.రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైకాపాకు రాజీనామా చేసి తెదేపాలో చేరారు. వారిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా, రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దాంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు ప్రస్తుతం ఉప ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవమయ్యాయి. తెదేపా సీనియర్ నేత సి.రామచంద్రయ్యకు ఎన్‌డీఏ కూటమి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. మరో స్థానాన్ని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి.హరిప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. శాసనసభలో ఎన్‌డీఏ కూటమికి ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా ఎమ్మెల్సీలుగా వారిద్దరి ఎన్నిక లాంఛనంగా పూర్తయింది.

## నీట్‌ను రద్దు చేయలేం..

**న్యూఢిల్లీ,జూలై 5 :** నీట్ యూజీ పరీక్షను రద్దు చేయలేమని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పరీక్ష రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్ష గోప్యతకు భంగం కలిగినట్లు సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని పేర్కొంది. పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం న్యాయస్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేశామని.. ఈ అంశంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తెలిపింది. భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లేవని.. మొత్తం నీట్ పరీక్షను రద్దు చేయడం సరికాదని చెప్పింది.

## మలేషియా ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్

(మొదటిపేజీ తరువాయి)

గురయ్యారు. అసలేం జరిగింది? ప్రతీ నిమిషం అలర్ట్‌గా ఈ ఎయిర్‌పోర్టులో గ్యాస్ ఎలా లీకైంది? అధికారుల లోపమా? లేక మరేదైనా జరిగిందా? ఇవే ప్రశ్నలు ఎయిర్‌పోర్టు అథారిటీని వెంటాడుతున్నాయి. ఎయిర్‌పోర్టులోని సదరన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఫెసిలిటీ ఉంది. ఉదయం పదకొండున్నర గంటల సమయంలో అక్కడ గ్యాస్ లీకైంది. ఈ ఘటన దాదాపు 39 మంది వరకు ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని చికిత్స కోసం మరో ప్రాంతానికి తరలించారు. వారంతా ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. గ్యాస్ లీక్ గురించి సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్రిమాపక సిబ్బంది వెంటనే దాన్ని కంట్రోల్ చేసిందని అధికారులు చెబుతున్నమాట. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదన్నారు. అయితే విడుదలైన గ్యాస్.. మిథైల్ మెర్కాప్టాన్‌గా గుర్తించారు. ఈ ఘటన కారణంగా విమాన రాకపోకల విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు.

## ఈ ఘటన చాలా బాధాకరం

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ గాంధీ అన్నారు. కాగా మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది బాధాకరమైన సంఘటన. చాలా మంది మరణించారు. నేను ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి చెప్పదలచుకోలేదు, కానీ పరిపాలనలో లోపాలు ఉన్నాయి, ముఖ్యమైన విషయం ఏమిటంటే? వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగితే ఎవరికీ ప్రయోజనం ఉండదని యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని కోరుతున్నాను వారు షాక్‌లో ఉన్నారు, నేను వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలనుకున్నానని రాహుల్ గాంధీ సమావేశం అనంతరం తెలిపారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ హాసినిని అభినందించిన ఎమ్మెల్యే కోళ్ల



**వేపాడ,జూలై 5 (ఆంధ్రపత్రిక):** మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మేడపురెడ్డి హాసిని 2024విద్యాసంవత్సరంలో ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ సాధిం చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎస్. కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి విద్యార్థినిని అభినందించారు. స్కూల్లో శుక్రవారం నిర్వహించిన స్టూడెంట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మె ల్యే కోళ్ల మాట్లడుతూ హాసినిని ఆదర్శంగా తీసుకుని విద్యలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకనున్న రైల్వేశాఖ



**న్యూఢిల్లీ,జూలై 5 :** పండుగల సమయంలో రైళ్లలో టిక్కెట్లు దొరకడమే పెద్ద సమస్యగా మారింది. కొన్ని వారాలకు ముందుగానే టికెట్ బుక్ చేసుకున్నా..నిరీక్షణ తప్పదు. అయితే రానున్న రెండేళ్లలో టిక్కెట్ల వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకాలని రైల్వేశాఖ ప్లాన్ చేసింది. ఇక ప్రయాణికులు కొన్ని రోజులు మందుగా టికెట్ బుక్ చేసుకున్నా.. సీట్ దొరికే అవకాశం రానుంది. ఎలా అనుకుంటున్నారా..? రైల్వే శాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2024-25 మరియు 2025-26 సంవత్సరాల్లో 10,000 నాన్-ఏసీ కోచ్‌లను తయారు చేయాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. దాని నెట్‌వర్క్‌లో సామాన్యుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి.. ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4,485 నాన్-ఏసీ కోచ్‌లను, 2025-26లో మరో 5,444 కోచ్‌లను ప్రవేశపెడతామని మంత్రిత్వ శాఖ ఉత్పత్తిని పెంచే ప్రణాళికను వెల్లడిస్తూ ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదనంగా.. రైల్వే తన రోలింగ్ స్టాక్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడానికి 5,300 కంటే ఎక్కువ సాధారణ కోచ్‌లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ప్రతిష్టాత్మక ప్రణాళిక గురించి ఆయన మాట్లాడుతూ.. "భారతీయ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,605 సాధారణ కోచ్‌లను తయారు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి రూపొందించిన ప్రత్యేక అమృత్ భారత్ జనరల్ కోచ్‌లు కూడా ఉన్నాయి. నాన్-ఏసీ స్లీపర్ కోచ్‌లు, ఎస్ఎల్ఆర్ (సిట్టింగ్-కమ్-లగేజ్ రేక్) కోచ్‌లు, అమృత్ భారత్ కోచ్‌లు, హై కెపాసిటీ పార్శిల్ వ్యాన్‌లు, ప్యాంట్రీ కోచ్ లు కూడా తయారు చేస్తారు. భారతీయ రైల్వే కూడా 2025-26లో 2,710 కొత్త జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసింది. అమృత్ భారత్ జనరల్ కోచ్‌లు అధునాతన ఫీచర్లతో ప్రారంభిస్తారు. ఇందులో 1,910 నాన్ ఏసీ స్లీపర్ కోచ్‌లు, 514 సీటింగ్ కమ్ లగేజ్ ర్యాక్ కోచ్‌లను కూడా ప్రారంభించనున్నారు. నిరీక్షణ టిక్కెట్ల సమస్యకు ముగింపు పలకడమే రైల్వే లక్ష్యం.

## త్వరలో విద్యుత్ బిల్లులపై క్యూఆర్ కోడ్



**న్యూఢిల్లీ,జూలై 5 :** ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉటంకిస్తూ జూలై 1న తమ వినియోగదారులను విద్యుత్తు అధికారిక వెబ్‌సైట్ , మొబైల్ యాప్ ద్వారా నెలవారీ విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరిన తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ( టిజిఎస్‌పిడిసిఎల్ ) విద్యుత్ బిల్లులపై చెల్లింపులు చేయడానికి క్యూఆర్ కోడ్‌ను ముద్రించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, కోడ్‌తో కూడిన బిల్లులు వచ్చే నెల నుండి వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వారి బిల్లులను చెల్లించవచ్చు. కొత్త నిబంధనల వల్ల బిల్లుల వసూళ్లపై ఇప్పట్లో ప్రభావం పడలేదని డిస్కమ్ అధికారులు పేర్కొంటున్నారు . శుక్రవారం ఉదయం 10 గంటల వరకు దాదాపు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లులు చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

# సంపదను సృష్టిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

జగన్ పాలనతో సరిదిద్దలేనంత నష్టం జరిగిందన్నారు. 'దక్షిణాదిలో ఏ రాష్ట్రానికీ లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులూ ఆశించలేదు. వాజ్‌పేయీ ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని వాజ్‌పేయీ కోరినా అంగీకరించలేదు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నాం. ఇప్పుడు కూడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నాం. జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ కొంత తగ్గింది. రాజధానికి పూర్వ వైభవం తేవడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకానున్నాయి. రాజధానికి అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తున్నాం. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్ సహా అన్నీ పూర్తి చేస్తాం. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యత ఇస్తాం. రాష్ట్రంలో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తాం. నైపుణ్య గణనకు త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తాం. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తాం. పీపీపీ నమూనా స్థానంలో పీ-4 విధానం తెస్తాం. దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్పకుండా హాజరవుతా. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలూ అడుగుతున్నాయి. డెవిల్‌ను నియంత్రించాం.. ఇకపై ఎవరీ ఇబ్బంది ఉండదు' అని చంద్రబాబు తెలిపారు.

## బ్రిటన్ లేబర్ పార్టీ అద్భుత విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకు 412 స్థానాలను గెలుచు కుంది. రెండు శతాబ్దాల చరిత్రలో కన్సర్వేటివ్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. లేబర్ పార్టీ విజ యంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బ్రిటన్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధిం చిన లేబర్ పార్టీ ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలి పారు. అలాగే కన్జర్వేటివ్ పార్టీ ఓటమికి సంబంధించి బ్రిటన్ మాజీ పీఎం రిషి సునాక్ నాయ కత్వా న్ని కొనియాడారు. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో రిషి సునాక్ కీలక పాత్ర పోషించారని మోదీ పేర్కొన్నారు. కీర్ స్టార్మర్ అద్భుతమైన విజయం సాధించారని.. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్మాణాత్మక సహకారం కోసం ఎదురుచూ స్తున్నట్లు ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు. గత ప్రధాని రిషి సునాక్‌పై ప్రశంసల వర్షం కురిపిం చారు ప్రధాని మోదీ. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు రిషి సునాక్ క్రియా శీలక సహకారం అందించారని.. అతని నాయకత్వం అద్భుతమైనదని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు ప్రధాని మోదీ. బ్రిటన్ ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు కన్జర్వేటివ్ పార్టీ నేత రిషి సునాక్ చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన లేబర్ పార్టీకి అభినందనలు తెలిపారాయన.

## బీహార్‌లో కుప్పకూలుతున్న వంతెనలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ, దీనిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విషయంగా పరిగణిస్తున్నదని చెప్పారు. వంతెనల నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టర్ల జాడ తీస్తామని, వారిపై చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని శరణ్ జిల్లాలో గురువారం పదవ వంతెన కూలిపోయింది. గడచిన 24 గంటల్లో శరణ్ జిల్లాలో కూలిన మూడవ వంతెన అది. కూలిపోయిన పది వంతెనలు శివన్, శరణ్, మధుబని, అరారియా, తూర్పు చంపారణ్, కిషన్‌గంజ్ జిల్లాలో ఉన్నాయి. 'అన్ని పాత వంతెనలపై సర్వే చేయాలని, తక్షణ మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించాలని బుధవారం సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి (నితీశ్ కుమార్) అధికారులను ఆదేశించారు' అని ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి విలేకరులకు తెలియజేశారు. వంతెనలు కూలిపోవడంపై దర్యాప్తు సాగుతోందని ఆయన చెప్పారు. కాగా, జూన్ 18 నుంచి బీహార్‌లో 12 వంతెనలు కూలిపోయాయని ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. 'జూన్ 18 నుంచి బీహార్‌లో 12 వంతెనలు కూలిపోయాయి. బీహార్‌లో ఈ సంఘటనలపై ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇద్దరూ మౌనం వహించారు. సత్పరిపాలన, అవినీతి రహిత ప్రభుత్వం ప్రకటనలకు ఏమైంది?' అని తేజస్వి 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వంలో ప్రతి శాఖలో అవినీతి ఎంతగా ప్రబలిపోయిందో ఈ సంఘటనలు సూచిస్తున్నాయి' అని తేజస్వి ఆరోపించారు. బీహార్ రోడ్డు నిర్మాణ శాఖ ఒక వంతెన నిర్వహణ విధానాన్ని సిద్ధం చేసి, సాధ్యమైనంత త్వరగా తన ప్లాన్‌ను రూపొందించవలసిందిగా గ్రామీణ పనుల శాఖను కోరింది. తేజస్వి యాదవ్ 15 నెలలకు పైగా గ్రామీణ పనుల శాఖను నిర్వహించినప్పుడుఈ పరిస్థితిని సరిదిద్దేందుకు ఏమీ చేయలేదని రాష్ట్ర గ్రామీణ పనుల శాఖ మంత్రి అశోక్ చౌదరి విమర్శించారు. 'పూర్వపు మహాఘట్‌బంధన్ ప్రభుత్వ హయాంలో 15 నెలలకు పైగా తాను ఈ మంత్రిత్వశాఖను నిర్వహించిన విషయాన్ని ఆర్‌జెడి నేత (తేజస్వి యాదవ్) గుర్తుంచుకోవాలి. ఈ సంక్షోభానికి పూర్వపు ఆర్‌జెడి సారథ్య బీహార్ ప్రభుత్వాన్ని, ఆయనను బాధ్యులను చేయాలి' అని అశోక్ చౌదరి అన్నారు.

## విభజన సమస్యలే ఎజెండా..!

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించుకునే దిశగా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్యలు చేపట్టనున్నారు. చర్చించి పరిష్కరించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు లేఖకు సానుకూలంగా స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి లేఖ పంపారు. 'చర్చించుకుందా రండి' అంటూ ఆహ్వానం పంపారు. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. కాగా, విభజనకు సంబంధించి అపరిష్కృత అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరువురి నేతల మధ్య ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన సహా, ఇతర అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం ఇరు రాష్ట్రాల అధికారులు చర్చల ప్రాతిపదికకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేశారు. ప్రధానంగా విద్యుత్ సంస్థలకు సంబంధించి బకాయిలపైనే సమస్య అపరిష్కృతంగా ఉంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండగా.. తెలంగాణనే తమకు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ వాదిస్తోంది. కాగా, ఇరు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన క్రమంలో విభజన అంశాలు సహా ఇతర అపరిష్కృత సమస్యలపైనా చర్చకు ముందడుగు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో ఈ ఏడాది మార్చిలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి సంబంధించిన సమస్య సైతం పరిష్కార మయ్యాయి. విభజన వివాదాలపై ఇప్పటివరకూ ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. అయితే, షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇక మిగిలిన 23 సంస్థల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. అటు, 10వ షెడ్యూల్‌లోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్శిటీ, అంబేడ్కర్ యూనివర్శిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. ఈ అన్ని అంశాలపై శనివారం ముఖ్యమంత్రుల భేటీలో ఓ పరిష్కారం దొరకవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే, కృష్ణా జలాల పంపిణీ, కోర్టుల్లో ఉన్న పిటిషన్లు వెనక్కు తీసుకోవడం సహా.. భద్రాచలం మండలంలోని 5 గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన, ఉమ్మడి సంస్థల ఆస్తులు, అప్పుల పంపిణీలో నెలకొన్న ప్రతిష్టంభన ఇలాంటి అనేక విషయాలు ఓ కొలిక్కి వస్తాయని ఇరు రాష్ట్రాల నేతలు, అధికారులు భావిస్తున్నారు. అటు, చంద్రబాబుకు ఘన స్వాగతం పలికేందుకు టీటీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## హాథ్రస్ ఘటనకు నిర్వాహకులదే తప్పు

### దర్యాప్తు అధికారుల వెల్లడి

**లక్నో,జూలై 5 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన 121 మందిని బలిగొంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం తన విచారణను వేగవంతం చేసింది. ఇప్పటివరకు 90 మంది వాంగ్మూలాలను నమోదు చేసినట్లు సిట్‌కు నేతృత్వం వహిస్తున్న ఏడీజీ అనుపమ్ కురుక్షేత్ర తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులదే తప్పిదమని ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు సూచిస్తున్నాయని పీటీఐ వార్తాసంస్థకు వెల్లడించారు. తొక్కిసలాట ఘటనపై రూపొందించిన ప్రాథమిక నివేదికను సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఇప్పటికే సమర్పించాం. హాథ్రస్ డీఎం ఆశీష్ కుమార్, ఎస్పీ నిపుణ్ అగర్వాల్, ఇతర అధికారుల స్టేట్‌మెంట్‌లను ఇందులో పొందుపర్చాం. కేసులో పూర్తిస్థాయి దర్యాప్తును ముమ్మరం చేశాం. ఇప్పటి వరకు సేకరించిన సాక్ష్యాధారాలు.. నిర్వాహకుల అపరాధాన్ని సూచిస్తున్నాయని ఏడీజీ తెలిపారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. భోలే బాబా ఆచూకీ లభించాల్సి ఉంది.

## ఛత్తీస్‌గఢ్‌లో విషాదం..

**చంపా,జూలై 5 :** ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జంజ్‌గిర్- చంపా జిల్లా కికిర్దా గ్రామంలో బావిలో విషవాయువులు పీల్చడంతో ఐదుగురు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం బావిలో పడిపోయిన చెక్క స్ట్రిప్ తీసేందుకు ప్రయత్నించి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఓ చెక్క స్ట్రిప్ బావిలో పడిపోవడంతో దానిని తీసేందుకు జైస్వాల్ అందులోకి దిగాడు. జైస్వాల్ ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు బావిలోకి చూశారు. అయితే అతను స్పృహ తప్పి పడినట్లు కనిపించడంతో సమీపంలో ఉన్న పటేల్ కుటుంబానికి చెప్పారు. బావిలో స్పృహ తప్పి పడిన జైస్వాల్‌ను కాపాడేందుకు పటేల్ కుటుంబంలో మరో ముగ్గురు బావిలోకి దిగారు. కొంత సమయం తర్వాత ఈ ముగ్గురిని కూడా ఎంత పిలిచినా పలకకపోవడంతో ఇద్దరి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే రక్షించే ప్రయత్నంలో చంద్ర కూడా స్పృహ తప్పి పడిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బిలాస్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజీవ్ శుక్లా తెలిపిన వివరాల ప్రకారం.. బావిలోపల విషవాయువు ఉందని, ఆ గాలి పీల్చడంతో ఊపిరిఆడక ఐదుగురు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించాడు. వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు ఆ బావి నుంచి ఐదుగురు మృతదేహాలను బయటకు తీశారు. మృతులు రామచంద్ర జైస్వాల్, రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్, టికేశ్వర్ చంద్రగా గుర్తించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇక ట్రూ కాలర్ అవసరం లేదు

(మొదటిపేజీ తరువాయి)

కన్ని రకాల సమస్యలు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా ఇలాంటి థర్డ్ పార్టీ యాప్స్ ను ఉపయోగిచే సమయంలో మీ ఫోన్ కాల్స్ కి సంబంధించిన పర్మిషన్స్ యాప్ వాళ్లకు ఇవ్వాల్సి ఉంటుంది. మీ ఫోన్లోని కాంటాక్ట్స్ తో పాటు కాల్ వివరాలను సదరు యాప్స్ చేరుతాయి.అయితే ఇలాంటి సమస్య లేకుండా, అసలు ఏ యాప్ అవసరం లేకుండానే ఇకపై అన్ నోన్ నెంబర్స్ నుంచి వచ్చే కాల్ తెలుసుకోవచ్చు. ఇందుకోసమే టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై మీకు వచ్చే కాల్స్ వివరాలు ఏ యాప్ అవసరం లేకుండా స్క్రీన్ పై డిస్ ప్లే అవుతాయి. దీంతో మీకు ఎవరు కాల్ చేశారో తెలుసుకోవచ్చు. ఇందుకోసం ట్రాయ్.. నేమ్ ప్రెజెంటేషన్ సర్వీస్‌ను యాక్టివేట్ చేయనుంది. జూలై 15వ తేదీ నుంచి ఈ సేవలను ట్రాయ్ ప్రారంభించనుంది.

# ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాం



**అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ**

**గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం**

**ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుంది**

**ఏపీని గ్లోబల్ లీడర్‌గా తయారు చేయడమే లక్ష్యం**

**చిట్ చాట్‌లో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి**

**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):**ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. ఏపీ గ్లోబల్ లీడర్‌గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. కృష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది. ఆ నీటిని వినియోగించుకుంటే దక్షిణాది మొత్తానికి నీటిని ఇవ్వొచ్చని తెలిపారు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదు. పదవుల కోసం డిమాండ్ చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాజ్‌పేయి హయాంలో 7 మంత్రి పదవులు ఇస్తామన్న తీసుకోలేదు. ఒక్క స్పీకర్ మాత్రమే తీసుకున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి అడగలేదు. వాళ్ళు ఇస్తామనలేదని తెలిపారు. తమకిచ్చిన మంత్రి పదవుల పట్ల తాము సంతోషంగా ఉన్నామని అన్నారు. మరోవైపు ఐదేళ్ల జగన్ పాలన వల్ల అమరావతి ప్రాముఖ్యత తగ్గింది. అమరావతికి ప్రాముఖ్యత తీసుకు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా కావాల్సిన మౌలిక వసతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. దశల వారిగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు చంద్రబాబు. ఐదేళ్లలో శాశ్వత అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపడతామని.. అందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతే కాకుండా మానవ వనరులను మూలధన వనరులుగా మార్చి సంపద సృష్టిస్తామని చెప్పారు. అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ.. మరోవైపు.. తెలంగాణ సీఎం రేవంత్‌తో సమావేశంలో ఇరు రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు పరిష్కరించుకోవలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఇబ్బంది లేదు. ఈ ఏడాది దావోస్‌కి వెళ్తా.. ఏపీకి పెట్టుబడులు తెస్తామని చంద్రబాబు చెప్పారు.

# వారాహి దీక్షోద్వాసన గావించిన పవన్ కళ్యాణ్



**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):**సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి ఏకాదశ దిన దీక్ష వారాహి అమ్మ వారి ఆరాధన, కలశోద్వాసన క్రతువుతో పరిసమాప్తమైంది. ప్రదోష కాలాన వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ దీక్షాబద్ధులైన పవన్ కళ్యాణ్ వారాహి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏక హారతి, ద్వి హారతి, త్రి హారతి, చతుర్ధ, పంచ, నక్షత్ర హారతులు అమ్మవారికి సమర్పించారు. చివరిగా కుంభ హారతితో వారాహి ఏకాదశ దిన ఆరాధన సంపూర్ణం అయ్యింది. వేద పండితులు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ్ శర్మ, వేణుగోపాల శర్మ పూజా క్రతువు పూర్తి చేసి ఆశీర్వచనాలు అందచేశారు.

**చాతుర్మాస దీక్ష:** పవన్ కళ్యాణ్ చాతుర్మాస దీక్ష చేయనున్నారు. గృహస్తాచార రీతిలో ఈ దీక్షను తలపెడుతున్నారు. అధికార కార్యకలాపాలను కొనసాగిస్తూనే శుభ తిథుల్లో మాత్రం దీక్ష వస్త్రాలను ధరిస్తారు. దీక్షా కాలంలో పరిమిత సాత్వికాహారం మాత్రమే స్వీకరిస్తారు.

# కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సమీక్ష

**అధికారులతో సమావేశమైన మంత్రి నారా లోకేశ్**



**అమరావతి, జూలై 5 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతో పాటు కొత్తగా రావడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెంచే చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఆ శాఖ అధికారులతో సమావేశమైన లోకేశ్ కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను ఆకర్షించడానికి మెరుగైన విధానాలతో నూతన ఐటీ పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో ఉన్న పోర్టల్ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్ఫ్రాస్ట్రక్చర్పై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పరిశ్రమదారులకు ఏ మేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



శుక్రవారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో (అమ్మ కోసం ఒక మొక్క) సందర్భంగా మొక్కను నాటుతున్న ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి...





విజయవాడ సమీపంలోని రాయపూడిలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌నుపరిశీలించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్, అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యేలు..

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్




మేధాపట్కర్ గురించి విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వర్‌రావు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వైవీ రావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ.



ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన పి.హరిప్రసాద్

# పోలీసు కస్టడీకి పిన్నెల్లి



**మాచర్ల, జూలై 5 (ఆంధ్రపత్రిక):**ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసు కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. అదనపు విచారణ కోసం పోలీసులు కస్టడీకి ఇవ్వాలని కోరగా మాచర్ల కోర్టు న్యాయమూర్తి అందుకు అంగీకరించారు. దీంతో పిన్నెల్లిని రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు.

















బేగంపేట విమానాశ్రయంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com